www.asthram.com
RNI : TGTEL/25/A1872
సామాన్యుడి
# అస్త్రం
తెలుగు దినపత్రిక

రండి.. అక్షరాన్ని
అనుకున్న విధంగా రాద్దాం..!!
మీకు జర్నలిజంపై ఆసక్తి ఉందా.. అయితే ఆ అవకాశాన్ని మీకు మేం కల్పిస్తాం.
స్థానిక సమస్యలపై అవగాహన ఉంటే చాలు. సమాజహితమే లక్ష్యంగా
వేసే తొలిఅడుగే ఈ తొలిఅడుగు దినపత్రిక ముఖ్య ఉద్దేశం.
ప్రజల పక్షాన నిరంతరం పోరాడుతు, అవినీతిపై సమర శంఖాన్ని
పూరిస్తున్న తొలిఅడుగు దినపత్రికలో పనిచేయుటకు
ఉమ్మడి రంగారెడ్డి, ఉమ్మడి మెదక్, హైదరాబాద్ జిల్లాలు, నియోజకవర్గాలలో
పనిచేయుటకు ఇన్‌చార్జిలు మండల రిపోర్టర్లు కావలెను.
జర్నలిజంలో అనుభవం ఉన్నవారికి ప్రాధాన్యత ఉంటుంది.
సంప్రదించవలసిన నెం.
944 0884 331

హైదరాబాద్, అమరావతి | సంపుటి : 02 | సంచిక : 47 | మంగళవారం 29 జూలై 2025 | ఎడిటర్ : పి. జయరాం | పేజీలు : 08 | వెల: 04




## భూమ్మీద దేన్నైనా ఫోర్జరీ చేస్తారు కదా?

- ఈసీకి 'సుప్రీం' ప్రశ్న
- ఆధార్‌తో పాటు ఓటర్ ఐడీ ఎలక్టోరల్ ఫోటో ఐడెంటిటీ కార్డు ని చెల్లుబాటు అయ్యే డాక్యుమెంట్ల కింద పరిగణించాల్సిందే
- బీహార్ ఓటర్ లిస్ట్ రివిజన్‌లో భాగంగా ఆధార్‌ను గుర్తింపుకార్డుగా ఈసీ పరిగణించడం లేదు

# బనకచర్ల ప్రాజెక్ట్ పనులు ఇంకా చేపట్టలేదు

- బనకచర్లపై కేంద్రం కీలక ప్రకటన
- ఈ ప్రాజెక్ట్ సాంకేతిక – ఆర్థిక అంచనాల కోసం కేంద్రం తగిన ప్రక్రియను అనుసరిస్తోంది
- ఈ ప్రాజెక్ట్‌పై సంబంధిత అధికారులు, పరీవాహక ప్రాంత రాష్ట్రాలతో సంప్రదింపులు జరుపుతున్నాం



న్యూఢిల్లీ

బనకచర్ల ప్రాజెక్ట్ పనులు ఇంకా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం చేపట్ట లేదని కేంద్ర జల శక్తి శాఖ సహాయ మంత్రి రాజ్ భూషణ్ చౌదరి వెల్లడించారు. ఈ ప్రాజెక్ట్ సాంకేతిక, ఆర్థిక అంచనా కోసం ప్రీ ఫీజిబిలిటీ రిపోర్టును ఇప్పటికే కేంద్ర జలసంఘానికి అందించినట్లు తెలిపారు. ఈ ప్రాజక్ట్‌పై తెలంగాణ ప్రభుత్వం అభ్యంతరాలు లేవనెత్తుతూ... లేఖ రాసిందని గుర్తు చేశారు. ఈ ప్రాజక్ట్ సాంకేతిక – ఆర్థిక అంచనాల కోసం కేంద్రం తగిన ప్రక్రియను అనుసరిస్తోందని ఆయన స్పష్టం చేశారు. ఈ ప్రాజెక్ట్‌పై సంబంధిత అధికారులు, పరీవాహక - మిగతా3లో



## ఆ నిధులు పక్కదారి పట్టించారు

- కేసీఆర్‌పై మంత్రి సీతక్క ఫైర్
- గత కేసీఆర్ ప్రభుత్వం చేసిన తప్పులను సరిదిద్దుతున్నాం
- గత బీఆర్ఎస్ ప్రభుత్వం ఎస్టీ సబ్ ప్లాన్ నిధులను పక్కదారి పట్టించింది
- ఎస్టీలకు కేటాయించిన నిధులను వారికే ఖర్చు చేయాలి
- కేటాయించిన నిధులను అదే అసెంబ్లీ నియోజకవర్గంలో, అదే జిల్లాలో సర్దుబాటు చేయాలి



## 22 నిమిషాల్లో ఆపరేషన్ సిందూర్ పూర్తి చేశాం

- భారత సైన్యం సత్తాకు 'ఆపరేషన్ సిందూర్' నిదర్శనం
- మన వీరజవాన్ల పాత్ర వెలకట్ట లేనిది
- పహల్గాం దాడిలో అమాయకులు ప్రాణాలు కోల్పోయారు
- కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్



## ఫలించిన ట్రంప్ దౌత్యం

- థాయ్–కంబోడియా తక్షణ కాల్పుల విరమణ
- థాయ్–కంబోడియా తాజా సరిహద్దు ఘర్షణలకు ఎట్టకేలకు ముగింపు
- ఈ ఇరు దేశాల మధ్య సరిహద్దు వివాదం దశాబ్దాలుగా కొనసాగుతున్నదే
- అయితే.. ఈ ఏడాది మే చివరి వారంలో కంబోడియన్ సైనికుడి కాల్చివేత ఘటన నుంచి 817 కిలోమీటర్ల సరిహద్దు వెంట ఉద్రిక్తతలు



## పహల్గాం ఉగ్రదాడి సూత్రదారి సులేమాన్ షా హతం!

- పరేషన్ మహదేవ్ పేరుతో చేపట్టిన ఉగ్రవాద వ్యతిరేక ఆపరేషన్
- ఆపరేషన్‌లో శ్రీనగర్‌లో ముగ్గురు ఉగ్రవాదులు హతం
- గత ఏడాది శ్రీనగర్-సోన్‌మార్గ్ హైవేలోని జడ్-మోర్హ్ టన్నెల్ నిర్మాణ పనుల్లో ఉన్న ఏడుగురిని హత్య చేసిన ఘటనలో కూడా సులేమాన్ ప్రమేయం

## ఇది ముమ్మాటికీ ప్రభుత్వ వైఫల్యమే

- నెలరోజులైనా 'సిగాచి' బాధితులకు అందని పరిహారం..
- ప్రభుత్వాన్ని నిలదీసిన మాజీ మంత్రి హరీశ్‌రావు
- 'సిగాచి ఘటన జరిగి నెల రోజులు కావొస్తున్నది
- బాధిత కుటుంబాలు కన్నీళ్ల మధ్య నెలమాసికాలు చేసుకుంటున్నారు
- ఘటన జరిగినప్పుడు సీఎం వచ్చి కోటి రూపాయల ఎక్స్ గ్రేషియా ప్రకటించారు
- ఇప్పటికి నెల రోజులు అయ్యింది. ఒక్కరికి కూడా ఎక్స్‌గ్రేషియా అందలేదు



సంగారెడ్డి

సిగాచీ పరిశ్రమలో పేలుళ్లు సంభవించి 54 మంది మరణించారని, ఈ దుర్ఘటన జరిగి నెలరోజులైనా బాధిత కుటుంబాలకు పరిహారం అందలేదని బీఆర్ఎస్ కీలక నేత, మాజీ మంత్రి హరీశ్‌రావు ఆవేదన వ్యక్తంచేశారు. సోమవారం బాధిత కుటుంబాలతో కలిసి ఆయన సంగారెడ్డి కలెక్టరేట్ వరకు నిరసన ర్యాలీ నిర్వహించారు. అక్కడ అడిషనల్ కలెక్టర్‌ను కలిసి.. బాధిత కుటుంబాలకు మృతదేహాలను అందించడంలో, పరిహారం అందించడంలో ప్రభుత్వ వైఫల్యంపై నిలదీశారు. ఆ తర్వాత హరీశ్ రావు మీడియాతో మాట్లాడుతూ.. 'సిగాచి ఘటన జరిగి నెల రోజులు కావొస్తున్నది. బాధిత కుటుంబాలు కన్నీళ్ల మధ్య నెలమాసికాలు చేసుకుంటున్నారు. - మిగతా3లో



## లోకల్‌బాడీ ఎన్నికల్లో బీసీలకు పెద్ద పీట వేస్తాం

- బీసీ కమిషన్ తీసుకొచ్చింది మోదీనే
- ' కేసీఆర్ గతంలో ఎంబీసీ చైర్మన్ పెట్టి రూ.1000 కోట్లు కేటాయిస్తామన్నారు.. కానీ ఒక్క రూపాయి కూడా ఇవ్వలేదు.
- ఇక కాంగ్రెస్ కుల గణన కొన్ని మండలాల్లో జరగనే లేదు.
- తెలంగాణ బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్ రావు




## సృష్టి కథ.. ఇంతింత కాదయా

విజయవాడ/హైదరాబాద్

సృష్టి ఫర్టిలిటీ సెంటర్ కేసులో బిగ్ ట్విస్ట్ చోటు చేసుకుంది. ఈ కేసులో ఇప్పటికే డాక్టర్ అట్లూరి నమ్రతతో సహా 8 మందిని అరెస్ట్ చేసిన సంగతి తెలిసిందే. అయితే కేసుల నేపథ్యంలో.. నగరంలోని యూనివర్సల్ సృష్టి ఫెర్టిలిటీ సెంటర్‌ను రాత్రికి రాత్రే ఎత్తేసినట్లు తెలుస్తోంది. సెంటర్‌కి ఉన్న బోర్డులను తొలగించడంతో పాటు సెల్లార్‌లో ఉన్న రెండు కార్లు మాయం అయ్యాయి. అదే సమయంలో.. విజయవాడ సెంటర్‌కు అనుమతులు లేవని, అక్రమంగా నిర్వహిస్తున్నారని జిల్లా వైద్యాధికారులు నిన్న ప్రకటించిన సంగతి తెలిసిందే. ఈ తరుణంలో సోమవారం ఉదయం సెంటర్‌కు ఉన్న - మిగతా3లో

# ప్రత్యేక రైలులో ఢిల్లీకి!

- బీసీ రిజర్వేషన్ల అంశంపై ప్రధానంగా చర్చ
- సచివాలయంలో మంత్రివర్గ సమావేశం
- సుమారు 5 గంటలపాటు జరిగిన కేబినెట్ భేటీ
- బీసీ రిజర్వేషన్ల అంశంపై మంత్రివర్గ సమావేశంలో చర్చ
- ఎమ్మెల్యేలు, బీసీ సంఘాల నాయకులు అందులోనే ప్రయాణం
- వీలైతే.. పలువురు మంత్రులు కూడా అదే రైలులో..
- రాష్ట్రపతితో భేటీ తర్వాత పార్టీ అధిష్ఠానంతో చర్చించే అవకాశం



www.asthram.com RNI : TGTEL/25/A1872
సామాన్యుడి అస్త్రం
తెలుగు దినపత్రిక

# భూమ్మీద దేన్నైనా ఫోర్జరీ చేస్తారు కదా?

బీహార్ ఓటరు జాబితా సవరణలో.. ఆధార్ కార్డుకు పౌరసత్వ గుర్తింపుకార్డుల జాబితా నుంచి మినహాయింపు ఇవ్వడాన్ని దేశ సర్వోన్నత న్యాయస్థానం మరోసారి తీవ్రంగా పరిగణించింది. ఆధార్‌తో పాటు ఓటర్ ఐడీ ఎలక్టోరల్ ఫొటో ఐడెంటిటీ కార్డు ని చెల్లుబాటు అయ్యే డాక్యుమెంట్ల కింద పరిగణించాల్సిందేనని కేంద్ర ఎన్నికల సంఘానికి స్పష్టం చేసింది. బీహార్ ఓటర్ లిస్ట్ రివిజన్‌లో భాగంగా ఆధార్‌ను గుర్తింపుకార్డుగా ఈసీ పరిగణించడం లేదు. తద్వారా ఓట్ల తొలగింపు ప్రక్రియ కొనసాగుతోంది. అయితే ఈ వ్యవహారంపై సుప్రీం కోర్టులో కేసు నడుస్తోంది. సోమవారం విచారణ సందర్భంగా జస్టిస్ సూర్యకాంత ధర్మాసనం ఈసీని ఉద్దేశించి కీలక వ్యాఖ్య చేసింది. "భూమ్మీద దేనినైనా ఫోర్జరీ చేస్తారు కదా?" అని కేంద్ర ఎన్నికల సంఘం అభ్యంతరాలపై సూటిగా ప్రశ్నను సంధించింది. ఈ క్రమంలో.. ఆధార్‌ను తిరస్కరిస్తూ.. బీహార్ ఓటర్ల రివిజన్ ప్రక్రియలో ఓట్లను తొలగిస్తూ వస్తోంది ఎన్నికల సంఘం. ఈ నిర్ణయాన్ని సవాల్ చేస్తూ సుప్రీం కోర్టులో పిటిషన్ దాఖలైంది. జులై 10వ తేదీ నాటి విచారణ సందర్భంగా బీహార్ ఓటర్ లిస్ట్ రివిజన్ సబబేనన్న సుప్రీం ధర్మాసనం.. అదే సమయంలో ఆధార్, ఎపిక్, రేషన్ కార్డులనూ పరిగణనలోకి తీసుకోవాల్సిందేనని ఈసీకి స్పష్టం చేసింది. అయితే.. ఇవాళ్టి వాదనల సందర్భంగా ఆధార్‌ను ప్రూఫ్ ఆఫ్ సిటిజన్‌షిప్‌గా పరిగణించడం కుదరదని, రేషన్ కార్డులు నకిలీవి సృష్టించే అవకాశం లేకపోలేదని.. కాబట్టి వాటి మీద ఆధారపడలేమని ఈసీ వాదనలు వినిపించింది. అలాగే ఓటర్ నమోదు ప్రక్రియలో ఆధార్‌ను కేవలం ఐడెంటిటీ ప్రూఫ్‌గా మాత్రమే పరిగణిస్తామని పేర్కొంది. దీనిపై సుప్రీం కోర్టు స్పందించింది.




ఈ భూమ్మీద ఏ డాక్యుమెంట్‌ను ఫోర్జరీ చేయలేరో చెప్పాలంటూ ఈసీని ప్రశ్నించింది. ఓటర్ నమోదు సమయంలో ఆధార్ ప్రస్తావన ఉంటున్నప్పటికీ.. ఓటరు జాబితా గుర్తింపు కోసం ఎందుకు పరిగణించడం లేదని మరోసారి నిలదీసింది. ఈ క్రమంలో.. ఆధార్, ఎపిక్‌ని బీహార్ ఓటర్ రోల్ రివిజన్‌కు చేర్చాలంటూ ఆదేశించింది. ఎన్నికల సంఘం జాబితాలోని ఏదీ నిర్ణయాత్మక పత్రం కాదు కదా. ఆధార్, ఎపిక్ విషయాల్లో మీరు ఎత్తిన అభ్యంతరాలను పరిగణనలోకి తీసుకుంటే గనుక రేపు మీరు అంగీకరించిన ఇతర పత్రాలు కూడా ఫోర్జరీ జరిగితే.. దాన్ని నిరోధించే వ్యవస్థ ఎక్కడ? అని ఈసీకి ప్రశ్న ఎదురైంది. అదే సమయంలో.. ఆగస్టు 1వ తేదీన ఈసీ ప్రచురించబోయే బీహార్ ఓటర్ల డ్రాఫ్ట్ లిస్ట్‌పై మధ్యంతర స్టే విధించాలని పిటిషనర్ల తరఫు న్యాయవాది గోపాల్ శంకర్‌నారాయణన్ కోరారు. అయితే.. రేపటి విచారణలో దీనిపై నిర్ణయం తీసుకుంటామని బెంచ్ స్పష్టం చేసింది.

# 22 నిమిషాల్లో ఆపరేషన్ సిందూర్ పూర్తి చేశాం

**న్యూఢిల్లీ:** భారత సైన్యం సత్తాకు 'ఆపరేషన్ సిందూర్' నిదర్శనమని, మన వీరజవాన్ల పాత్ర వెలకట్ట లేనిదని కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ అన్నారు. ఆపరేషన్ సిందూర్‌తో ప్రపంచానికి మన సత్తా చాటామని తెలిపారు. పహల్గాం ఉగ్రదాడి, ఆపరేషన్ సిందూర్‌పై లోక్‌సభలో సోమవారంనాడు ప్రత్యేక చర్చను రాజ్‌నాథ్ సింగ్ ప్రారంభించారు. ఏప్రిల్ 22న పహల్గాం ఉగ్రదాడికి ప్రతిగా ఆపరేషన్ సిందూర్ పేరుతో మిలటరీ యాక్షన్ చేపట్టింది. దీనిపై ప్రత్యేక చర్చలో రాజ్‌నాథ్ సింగ్ పాల్గొంటూ, కేవలం 22 నిమిషాల్లో ఆపరేషన్ సిందూర్ పూర్తి చేశామని చెప్పారు. పహల్గాం దాడిలో అమాయకులు ప్రాణాలు కోల్పోయారని రాజ్‌నాథ్ ఆవేదన వ్యక్తం చేశారు. ఇందుకు ప్రతిగా పాక్ ఉగ్రవాద స్థావరాలపై వ్యూహాత్మకంగా దాడి చేశామని, 9 ఉగ్ర శిబిరాలను భారత సైన్యం ధ్వంసం చేసిందని, 100 మందికి పైగా ఉగ్రవాదులను మట్టుబెట్టిందని సభకు తెలిపారు. పాక్‌లో సామాన్యులకు ఇబ్బంది లేకుండా దాడులు చేశామన్నారు. సిందూర్ అనేది వీరత్వం, శౌర్యానికి ప్రతీక అని అభివర్ణించారు. ఉగ్రవాద శిబిరాలు, వారి మద్దతుదారులను లక్ష్యంగా చేసుకుని వారిని మట్టుబెట్టడమే లక్ష్యంగా ఆపరేషన్ సిందూర్ చేపట్టామని అన్నారు. ఆత్మరక్షణ కోసమే సైనిక చర్య తీసుకున్నామని, రెచ్చగొట్టడానికో, విస్తరణవాదంతోనే కాదన్నారు. 2025 మే 10వ తేదీని మధ్యాహ్నం సుమారు 1.30 గంటలకు కూడా ఇండియాపై



క్షిపణలు, డ్రోన్లు, రాకెట్లు, ఇతర సుదీర్ఘ శ్రేణి ఆయుధాలపై దాడులకు పాక్ తెగబడిందని చెప్పారు ఎస్-400, ఆకాశ్ మిజైల్ సిస్టమ్ పూర్తిగా పాక్ దాడులను విఫలం చేశాయని అన్నారు.

**పాక్ ఓటమిని అంగీకరించింది**

పాకిస్థాన్‌లోని పలు వైమానిక కేంద్రాలపై భారత వాయిసేన భీకరంగా విరుచుకుపడటంతో పాకిస్థాన్ ఓటమిని అంగీకరించి కాల్పుల విరమణ ప్రతిపాదన చేసిందని రాజ్‌నాథ్ సింగ్ చెప్పారు. ఆపరేషన్ సిందూర్‌కు విరామం ఇచ్చేందుకు కేవియట్‌తో ఆమోదించామని తెలిపారు. భవిష్యత్తులో పాక్ ఎలాంటి దుస్సాహసానికి పాల్పడినా ఆపరేషన్ తిరిగి ప్రారంభిస్తామని చెప్పారు.

**ఎలాంటి ఒత్తిడి లేదు**


ముందుగా నిర్ణయించిన రాజకీయ, మిలటరీ లక్ష్యాలు నెరవేరడంతో ఆపరేషన్ సింధూర్‌కు విరామం ఇచ్చిందని, ఒత్తిళ్ల కారణంగా ఈ నిర్ణయం తీసుకున్నామనేదే పూర్తిగా తప్పని వివరించారు. తన రాజకీయ జీవితంలో ఎప్పుడూ అబద్ధం చెప్పకుండా ఉండేందుకే తాను ప్రయత్నించానని చెప్పారు.

**విమానాల కూల్చివేతపై..**

ఆపరేషన్ సిందూర్‌లో ఎన్ని విమానాలు కూలిపోయాయంటూ కొందరు విపక్ష సభ్యులు ప్రశ్నించారని, అయితే ఆ ప్రశ్న మన జాతీయ భావోద్వేగాలకు ప్రతిబింబించేదిగా లేదని తాను భావిస్తున్నానని రాజ్‌నాథ్ చెప్పారు. ఎన్ని శత్రు విమానాలను కూల్చేశారని మాత్రం విపక్షాలు ప్రశ్నించ లేదన్నారు. ఉగ్రవాద శిబిరాలను కూల్చేశారా అని తప్పనిసరిగా వాళ్లు ప్రశ్నించి ఉంటే దానికి అవునన్నదే తన సమాధానమని చెప్పారు. ఆపరేషన్ సిందూర్ విజయవంతమైందా అని అడగవచ్చని, అందుకు అవునన్నదే తన సమాధానమని అన్నారు. మన సాహస జవాన్లు ఎవరైనా మరణించారా అని అడిగితే లేదన్నదే తన సమాధానమని అన్నారు. మన సైనికులెవ్వరికీ ఎలాంటి హాని జరగలేదని రాజ్‌నాథ్ స్పష్టం చేశారు.

# సొంత దేశాన్నే ఏర్పాటు చేయొచ్చు.. అయితే?


ఉత్తరప్రదేశ్‌లోని ఘజియాబాద్‌లో ఉంటూ, రెండంతస్థుల భవనంలో వెస్ట్ ఆర్కిటికా, సబోర్గా, పౌల్వియా, లాడోనియా తదితర నకిలీ దేశాల రాయబార కార్యాలయాలను నిర్వహిస్తున్న హర్ష్ వర్ధన్ జైన్‌ను ఇటీవల ఉత్తర ప్రదేశ్ స్పెషల్ టాస్క్ ఫోర్స్ అరెస్టు చేసింది. ఈ నేపథ్యంలో ఆయన సాగించిన అనేక బాగోతాలు వెలుగులోకి వస్తున్నాయి. 47 ఏళ్ల ఈ మోసగాడు దౌత్యపరమైన ప్లేట్లు కలిగిన లగ్జరీ కార్లలో తిరిగాడు. దశాబ్ద కాలంలో 162 విదేశాల్లో పర్యటించాడు. రూ. 300 కోట్ల ఆర్థిక కుంభకోణాన్ని నడిపాడని ఉత్తర ప్రదేశ్ స్పెషల్ టాస్క్ ఫోర్స్ (ఎస్‌టీఎఫ్)దర్యాప్తులో వెల్లడైంది. అయితే ఇంతకీ కొత్త దేశాన్ని ఎలా సృష్టిస్తారు? ఇందుకు ఏ విధమైన రూపకల్పన చేస్తారు? దేశ జెండాలు, పాస్‌పోర్ట్‌లు, రాజ్యాంగాలు, జాతీయ గుర్తింపులను ఎలా సృష్టిస్తారు.. అనే వివరాల్లోకి వెళ్లే ముందు ఒక స్వతంత్ర దేశాన్ని ఎలా ఏర్పాటు చేయాలని విషయంలోకి వెళదాం. మోంటెవీడియో కన్వెన్షన్ ప్రకారం ఒక దేశానికి నాలుగు లక్షణాలు అవసరం. ఎవరూ హక్కుదారులుకాని భూభాగం, శాశ్వత జనాభా, అధికార ప్రభుత్వం, దౌత్యంలో పాల్గొనే సామర్థ్యం అనేవి తప్పనిసరి. అయితే ఐక్యరాజ్య సమితి గుర్తింపు లేకపోతే ఆ దేశానికి గుర్తింపు దక్కదు. అయినప్పటికీ ఇటువంటి దేశాలు పుట్టుకొస్తూనే ఉన్నాయి. 2019లో భారత్ విడిచి పారిపోయిన అత్యాచార నిందితుడు నిత్యానంద కొంతకాలానికి తెరపైకి వచ్చి, తాను ఒక కొత్త దేశాన్ని స్థాపించానని, దానికి యునైటెడ్ స్టేట్ ఆఫ్ కైలాస అని పేరు పెట్టానని తెలిపాడు. ఈ దేశం ఏర్పాటుకు తన అనుచరులు ఈక్వెడార్ సమీపంలో భూమిని కొనుగోలు చేశారని నిత్యానంద తెలిపారు. అయితే అది వాస్తవానికి ఎక్కడ ఉందో ఎవరికీ ఖచ్చితంగా తెలియదు.



నిత్యానంద వాదనను ఈక్వెడార్ తిరస్కరించింది. తమ గడ్డపై లేదా సమీపంలో అలాంటి దేశం ఏదీ లేదని స్పష్టం చేసింది. అయితే నిత్యానంద మాత్రం తన దేశం పేరుతో కైలాస వెబ్‌సైట్‌లు, సోషల్ మీడియా హ్యాండిల్స్, దౌత్య మిషన్లు, సొంత పాస్‌పోర్ట్‌లు, కరెన్సీని జారీ చేశారు. 2023 ఫిబ్రవరిలో నిత్యానంద సహాయకురాలు విజయప్రియ జనీవాలోని ఐక్యరాజ్యసమితి కార్యాలయంలో జరిగిన సమావేశంలో పాల్గొన్నప్పుడు కైలాస దేశం అందరి దృష్టిని ఆకర్షించింది. కైలాస దేశం ప్రపంచంలోని పలు దేశాలలో తన రాయబార కార్యాలయాలను ప్రారంభించిందని ఐక్యరాజ్య సమితిలో విజయప్రియ పేర్కొన్నారు. ప్రపంచవ్యాప్తంగా, స్వయం ప్రకటిత సూక్ష్మదేశాలు చాలానే ఉన్నాయి. 1967లో పాడీ రాయ్ బేట్స్ బ్రిటిష్ సైనిక వేదిక అయిన సీలాండ్‌ను ఆక్రమించి, ఒక దేశంగా ప్రకటించాడు. దానికి ఒక జెండా, రాజ్యాంగం రూపొందించాడు. పాస్‌పోర్ట్‌లను కూడా జారీ చేశాడు. అయితే నేటికీ ఎవరూ సీలాండ్‌ను సార్వభౌమ దేశంగా గుర్తించ లేదు. ఇదేవిధంగా చెక్ రిపబ్లిక్ నేత వీట్ జెడ్లికా 2015లో లిబర్‌ల్యాండ్‌ను స్వేచ్ఛావాద కలల దేశంగా ప్రకటించాడు. అయితే నేటికీ దీనికి గుర్తింపు లేదు. ఏది ఏమైనప్పటికీ దేశ నిర్మాణం అంత తేలికైన పనేమీ కాదు.

## ఉత్తరప్రదేశ్ లాంగెస్ట్ సీఎంగా యోగీ ఆదిత్యనాథ్‌కు గుర్తింపు

ఉత్తరప్రదేశ్‌కు వరుసగా అత్యధిక కాలం ముఖ్యమంత్రిగా పనిచేసిన వ్యక్తిగా యోగీ ఆదిత్యనాథ్ గుర్తింపు పొందారు. యూపీకి వరుసగా అత్యధిక కాలం ముఖ్యమంత్రిగా పనిచేసిన వ్యక్తిగా ఇప్పటివరకు మాజీ సీఎం గోవింద్ వల్లభ్ పంత్ ఉన్నారు. ఇప్పుడు ఆయన రికార్డును యోగీ ఆదిత్యనాథ్ బద్దలుకొట్టారు. గోవింద్ వల్లభ్ పంత్ వరుసగా 8 సంవత్సరాల 127 రోజులు ముఖ్యమంత్రిగా కొనసాగి, రాష్ట్రానికి వరుసగా అత్యధిక కాలం ముఖ్యమంత్రిగా పనిచేసిన వ్యక్తిగా ఆయన గుర్తింపు పొందారు. సోమవారంతో కలిపి యోగీ ఆదిత్యనాథ్ వరుసగా 8 సంవత్సరాల 4 నెలల 10 రోజులు యూపీ సీఎంగా కొనసాగారు. దాంతో గోవింద్ వల్లభ్ పంత్ రికార్డు బద్దలైంది. ఈ విషయాన్ని యూపీ సీఎంవో వెల్లడించింది.



## 13వ వార్డు అంబేద్కర్ యూత్ అసోసియేషన్ నూతన కమిటీకి ఘన సన్మానం




**సామాన్యుడి అస్త్రం ప్రతినిధి హుజురాబాద్ నియోజకవర్గం ఇంచార్జ్ :**

హుజురాబాద్ మున్సిపాలిటీ పరిధిలోనీ 13వ వార్డు ఇందిరానగర్ కాలనీలో అంబేద్కర్ యూత్ అసోసియేషన్ నూతన కమిటీ నాయకులను స్థానిక నాయకులు, గ్రామ పెద్దల సమక్షంలో ఘనంగా సన్మానం జరిగింది. ఇటీవల నియామకమైన అంబేద్కర్ యూత్ అసోసియేషన్ నూతన అధ్యక్షునిగా మోరె ఉపేందర్, ప్రధాన కార్యదర్శిగా కుక్కమూడి తిరుపతి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా నూతనంగా నియామకం కావడంను పురస్కరించుకొని ఇందిరానగర్ కాలనీలో ప్రత్యేక కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ సన్మాన కార్యక్రమానికి హుజురాబాద్ పట్టణ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు యేముల పుష్పలత ముఖ్య అతిథిగా హాజరై, నూతన అధ్యక్ష, కార్యదర్శులను శాలువాలతో సన్మానించి, స్వీట్లు తినిపించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. యువత సమాజ అభివృద్ధిలో కీలక పాత్ర పోషించాలని, అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా సమాజ శ్రేయస్సు కోసం పాటుపడేందుకు ముందుకు సాగాలని పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు మహంకాళి కొమురయ్య, కొండ్ర మల్లయ్య, కొలుగూరి బిక్షపతి, మోర్ మహేష్, కొలుగూరి సమ్మయ్య, కొలుగూరి శ్రీను, వెలిశాల నారాయణతో పాటు పలువురు ప్రముఖులు పాల్గొన్నారు. నూతనంగా ఎన్నికైన మోరె ఉపేందర్, కుక్కమూడి తిరుపతిలకు తమ పూర్తి మద్దతు ఉంటుందని, వారి కార్యకలాపాలకు అన్ని విధాలా సహకరిస్తామని వారు హామీ ఇచ్చారు. అలాగే, యూత్ సభ్యులైన అరవింద్, నాగరాజు, సాగర్, గరిగె శివ, మోరే కృష్ణ, హీరా సింగ్, బచన్ సింగ్, జీత్ సింగ్ తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొని, నూతన కమిటీకి శుభాకాంక్షలు తెలిపారు. ఇందిరానగర్ కాలనీ అభివృద్ధికి, యువత సంక్షేమానికి నూతన కమిటీ కృషి చేయాలని ఆకాంక్షించారు.

## స్థానిక ఎన్నికలు ఎప్పుడు జరిగినా బీఆర్ఎసే గెలుపే

**నిజామాబాద్ జిల్లా వ్యాప్తంగా కాంగ్రెస్ నేతల దోపిడీ పర్వం**

**బీఆర్ఎస్ నిజామాబాద్ జిల్లా అధ్యక్షుడు, ఆర్మూర్ మాజీ ఎమ్మెల్యే జీవన్ రెడ్డి**



**సామాన్యుడి అస్త్రం నిజామాబాద్ ప్రతినిధి:**

స్థానిక సంస్థల ఎన్నికలు ఎప్పుడు వచ్చినా బీఆర్ఎస్ ఘన విజయం సాధిస్తుందని బీఆర్ఎస్ నిజామాబాద్ జిల్లా అధ్యక్షుడు, ఆర్మూర్ మాజీ ఎమ్మెల్యే ఆశన్నగారి జీవన్ రెడ్డి అన్నారు. నిజామాబాద్ లోని పార్టీ జిల్లా కార్యాలయంలో సోమవారం జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ లోకల్ 'వార్' వన్ సైడ్, కాంగ్రెస్, బీజేపీల పతనం డిసైడ్ అని వ్యాఖ్యానించారు. రేవంత్ సర్కార్ మోసాలపై ప్రజల్లో తీవ్ర ఆగ్రహ జ్వాలలు పెల్లుబికుతున్నాయని, 420 హామీల అమలు ఊసే లేదని ఆయన ధ్వజమెత్తారు. రాష్ట్రంలో, విత్తనాల కొరత తీవ్రంగా ఉందన్నారు. రైతుబంధు ఇవ్వకుండా అన్నదాతలకు ద్రోహం చేశారని, రేవంత్ పాలనలో గ్రామాలు అస్తవ్యస్తంగా మారాయని, పల్లెల్లో పాలన పడకేసిందని, పారిశుధ్యం లోపించి గ్రామాల్లో చెత్తా చెదారం, పందులు,దోమలు విహారం చేస్తూ వ్యాధులు ప్రబలుతున్నాయని జీవన్ రెడ్డి ఆందోళన వ్యక్తం చేశారు. ఆరు గ్యారెంటీలకు కాంగ్రెస్ సర్కార్ పాతరేసిందని, కాంగ్రెస్ పాలనలో సీఎం రేవంత్ ఫ్యామిలీ తప్ప ఎవరూ సంతోషంగా లేరని ఆయన ఎద్దేవా చేశారు. పేదలకు రూ.4000 పెన్షన్ రావడంలేదని, ఆడబిడ్డలకు రూ.2500 ఇచ్చే మహాలక్ష్మి పథకం అమలు కావడం లేదని, అన్నదాతలకు రుణమాఫీ కాలేదని, రైతన్నలకు రూ.15,000 రైతుభరోసా ఎగ్గొట్టారని, మరణించిన రైతు కుటుంబాలకు రైతుబీమా రావడం లేదని, పేదింటి ఆడబిడ్డలకు తులం బంగారం ఇవ్వడం లేదని, విద్యార్థినులకు ఎలక్ట్రిక్ స్కూటీలు ఇవ్వలేదని, పేదలకు ఇందిరమ్మ ఇండ్లు అందని ద్రాక్షగా మారాయని, ఏడాదిలోనే 2 లక్షల ఉద్యోగాలు భర్తీ చేస్తామన్న హామీని తుంగలో తొక్కారని, జాబ్ క్యాలెండర్ గోడలకు వేలాడుతున్నదని,రూ.4,000 నిరుద్యోగ భృతి గంగలో కలిసిందని జీవన్ రెడ్డి నిప్పులు చెరిగారు. నిజామాబాద్ జిల్లాలో ఎక్కడ చూసినా ల్యాండ్, శాండ్, వైన్, మైన్ మాఫియాల ఆగడాలే కనిపిస్తున్నాయన్నారు. జిల్లా వ్యాప్తంగా కాంగ్రెస్ నేతల దోపిడీ పర్వం కొనసాగు తోందన్నారు. నిజామాబాద్ జిల్లా నుంచే కాంగ్రెస్ పతనం నిజామాబాద్ జిల్లా బీఆర్ఎస్ కంచుకోట అని, కాంగ్రెస్ పతనాన్ని ఇందూరు గడ్డ నుంచే శాసిస్తామని జీవన్ రెడ్డి హెచ్చరించారు. కేసీఆర్ ను మూడోసారి ముఖ్యమంత్రిని చేసేవరకూ నిద్రబోమన్నారు. ఒంటరిగానే పోటీ చేసి వంద సీట్లతో మళ్ళీ ప్రభుత్వం ఏర్పాటు చేసి డ్యూటీకెక్కుతామన్నారు. త్వరలో జిల్లాంతా తిరిగి స్థానిక పోరుకు పార్టీ శ్రేణులను సమాయత్తం చేస్తా ఇదిలా ఉండగా తాను త్వరలో జిల్లాంతా తిరిగి గులాబీ శ్రేణులను స్థానిక సంస్థల ఎన్నికలకు సమాయత్తం చేస్తానని జీవన్ రెడ్డి ప్రకటించారు. బీఆర్ఎస్ పార్టీకి తొలి అధికార పదవినందించిన చరిత్ర నిజామాబాద్ జిల్లాదేనని గుర్తు చేశారు. సంతోష్ రెడ్డిని జిల్లాపరిషత్ ఛైర్మన్ ను చేసుకొని బీ ఆర్ఎస్ విజయానికి శ్రీకారం చుట్టిన చరిత్ర నిజామాబాద్ జిల్లాకు దక్కిందన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు సుజీత్ సింగ్ ఠాకూర్, సత్యప్రకాష్, మాస్త ప్రభాకర్, నక్కల భూమేష్, పూజ నరేందర్, మెట్టు సంతోష్, రజనీష్, వెల్మల్ సురేష్, సుంకరి రవి, రంజిత్ బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

www.asthram.com RNI : TGTEL/25/A1872
సామాన్యుడి అస్త్రం తెలుగు దినపత్రిక

# ఇది ముమ్మాటికీ ప్రభుత్వ వైఫల్యమే

-మొదటిపేజీ తరువాయి

ఘటన జరిగినప్పుడు సీఎం వచ్చి కోటి రూపాయల ఎక్స్ గ్రేషియా ప్రకటించారు. ఇప్పటికి నెల రోజులు అయ్యింది. ఒక్కరికి కూడా ఎక్స్‌గ్రేషియా అందలేదు. అంతిమ కార్యక్రమాలు జరిపేందుకు శవాలు కూడా ఇవ్వని దుస్థితి ఉంది. బూడిదను తీసుకువెళ్లి గోదావరిలో కలుపుకున్నమని బాధితులు కన్నీరు పెట్టుకుంటున్నారు. ఉమ్మడి ఏపీలో, మన రాష్ట్రంలో ఇంత దారుణమైన ప్రమాద ఘటన ఎన్నడూ జరగలేదు. 54 మంది చనిపోతే ప్రభుత్వ స్పందన అత్యంత దయనీయంగా ఉంది. ఇది పూర్తిగా బాధ్యతారాహిత్యం. ఎక్స్ గ్రేషియా, డెత్ సర్టిఫికెట్ ఎప్పుడు ఇస్తారని అడిగితే.. ఎస్ఎల్బీసీ ఘటనలో శవాలు కూడా దొరకలేదు, మీకు బూడిదైనా దొరికిందని అత్యంత అమానవీయంగా మాట్లాడుతున్నారని బాధితులు చెబుతున్నారు. ఏపీ, బీహార్, జార?ండ్, యూపీ నుంచి వచ్చి ఉండాలంటే 20 నుంచి 30 వేలు ఖర్చవుతుందని బాధితుల కుటుంబసభ్యులు బాధపడుతున్నారు. సీఎం కోటి ఇస్తామన్నరు, ఎప్పుడు ఇస్తారు, ఎవరు ఇస్తారని అడిగితే ఎవరూ చెప్పడం లేదని బాధిత కుటుంబీకులు అంటున్నారు. చాలామంది ఆసుపత్రుల్లో వైద్యం పొందుతున్నారు. తీవ్రంగా గాయపడ్డవారికి సీఎం పది లక్షల రూపాయలు ఇస్తామని చెప్పారు. కానీ రూ.50 వేలు ఇచ్చి చేతులు దులుపుకున్నారు. తీవ్రంగా గాయపడిన వారికి రూ.50 లక్షలు ఇచ్చి, నెలనెలా వేతనం ఇచ్చి ఆదుకోవాలని డిమాండ్ చేస్తున్నాం' అన్నారు.

'బాధితులకు పరిహారం ఇవ్వాలని సైంటిస్ట్ ఫర్ పీపుల్ స్వచ్ఛంధ సంస్థ హైకోర్టులో రిట్ పిటిషన్ వేసింది.

నెల గడిచినా ఎంతమంది చనిపోయారు, ఎంతమంది క్షతగాత్రులు అనే విషయాన్ని అధికారికంగా వెల్లడించలేదు. చనిపోయినవారి పేర్లు, ఎవరెవరికి ఎంత ఇచ్చారు, క్షతగాత్రులకు ఎంత ఇచ్చారు అనేది ఈ ప్రభుత్వం ఎందుకు దాచి పెడుతున్నది..? ఇప్పటివరకు నష్టపరిహారం వివరాలు వెల్లడించకుండా ఎందుకు గోప్యంగా ఉంచారో సమాధానం చెప్పాలి. చనిపోయిన జగన్మోహన్ కొడుకు యశ్వంత్ ఇచ్చిన ఫిర్యాదులో.. సిగాచి కంపెనీలో పాత మిషన్ వల్ల ప్రమాదం జరిగే అవకాశం ఉందని అనేకసార్లు కార్మికులు చెప్పినా, కంపెనీ పట్టించుకోలేదని పేర్కొన్నారు. అంటే యాజమాన్యం పూర్తి నిర్లక్ష్యంగా ఉంది. ఎందుకు యాజమాన్యం మీద కేసు పెట్టలేదు. ఫిర్యాదులో స్పష్టంగా ఉంది. ఎఫ్ఐఆర్ కూడా అయ్యింది. ఎందుకు యాజమాన్యాన్ని కాపాడుతున్నవు రేవంత్ రెడ్డి..? ఎందుకు యాజమాన్యంతో కుమ్మక్కు అయ్యావు..? కంపెనీతో ఉన్న లాలూచి ఏమిటి? బయటపెట్టాలని డిమాండ్ చేస్తున్నాం. శవాలు ఇవ్వకుండా 8 మంది మిస్సింగ్ అంటూ ఎందుకు వేధిస్తున్నారు. వెంటనే డెత్ సర్టిఫికెట్ ఇచ్చి, ఆ కుటుంబాలకు పరిహారం ఇచ్చి ఆదుకోవాలి' అని హరీశ్‌రావు డిమాండ్ చేశారు.



**'మేం అందరం డిమాండ్ చేస్తే తెల్లారి మెల్లగ సీఎం వచ్చి, మీడియా ముందు ఫోజులు కొట్టిండు.**

కంపెనీని తిట్టినట్లు బిల్డప్ ఇచ్చి పోయిండు. కోటి ఎవరు ఇస్తారు..? ప్రభుత్వమా, కంపెనీనా..? అని మీడియా అడిగితే ఎవరు ఇస్తే ఏందని ఆ రోజు సీఎం దబాయించిండు. కంపెనీ కూడా 15 రోజుల్లో పరిహారం ఇస్తామని పత్రికా ప్రకటన ఇచ్చింది. ఇప్పటికీ దిక్కులేదు. ఏపీలో 2024 ఆగస్టు 20న అనకాపల్లిలో ఓ కంపెనీలో ప్రమాదం జరిగి 17 మంది మరణించారు. పలువురికి గాయాలయ్యాయి. వారికి మూడు రోజుల్లో పరిహారం అందించారు. మృతుల కుటుంబాలకు కోటి రూపాయలు, తీవ్రంగా గాయపడితే రూ.50 లక్షలు, తక్కువగా గాయపడితే రూ.25 లక్షలు పరిహారం ఇచ్చారు. అక్కడ మూడు రోజుల్లో ఇస్తే, ఇక్కడ నెల రోజులు గడిచింది. అయినా ఎందుకు ఇవ్వడం లేదు. ఇచ్చిన హామీ మేరకు మరణించిన వారి కుటుంబాలకు కోటి రూపాయలు, తీవ్రంగా గాయపడితే రూ.50 లక్షలు. తక్కువగా గాయపడితే రూ.25 లక్షలు ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నాం.

అసలు ఎవరు ఇస్తరు, ఎక్కడ ఇస్తరు..? నువ్వు పట్టించుకోవు. కంపెనీ పట్టించుకోదు. కరోనా సమయంలో కేసీఆర్ వలస కార్మికులను పట్టించుకున్నరు. సీఎస్‌కు బాధ్యతలు అప్పగించి కార్మికులను జార?ండ్, యూపీ, బీహార్ లాంటి వారి సొంత రాష్ట్రాలకు రైళ్లలో పంపించారు. వలస కార్మికులు తెలంగాణ అభివృద్ధిలో భాగస్వాములు అని వారికి ఎంతో గౌరవం ఇచ్చాడు. కానీ రేవంత్ రెడ్డి మాత్రం మృతదేహాలను నూనె డబ్బాల్లో ప్యాక్ చేసి ఇచ్చిండు. ఇది రేవంత్ రెడ్డి, ఈ కాంగ్రెస్ దుర్మార్గ, అమానవీయ చరిత్ర. వలస కార్మికుల డెడ్ బాడీలను అగౌరవపరిచావు. ఇంత దారుణం ఎందుకు రేవంత్ రెడ్డి' అని మాజీ మంత్రి ప్రశ్నించారు. 'అసలు ఈ సిగాచీ ప్రమాదం ఎలా జరిగిందో ఎందుకు బయట పెట్టడంలేదు. నువ్వు వేసిన కమీటి రిపోర్టు యాడ పోయింది..? నెల రోజులు గడుస్తున్నా 54 మంది ప్రాణాలు తీసిన కంపెనీపై చర్యలు ఎందుకు తీసుకోవడం లేదు. మృతుల్లో తెలంగాణకు చెందిన వారు ఇద్దరు, ఏపీకి చెందిన వారు 9 మంది, మరో 43 మంది యూపీ, బీహార్, జార?ండ్ తదితర రాష్ట్రాల వారు ఉన్నారు. ఎవరిదైనా ప్రాణమే. ఎందుకు ఇంత నిర్లక్ష్యం..? చనిపోయిన వారికి కోటి రూపాయలు, తీవ్రంగా గాయపడ్డ వారికి రూ.50 లక్షలు, తక్కువగా గాయపడితే రూ.25 లక్షలు వెంటనే అందించాలి. అందరికీ డెత్ సర్టిఫికెట్, పంచనామా కాపీ, ఎఫ్ఐఆర్ కాపీలు ఒక ఫోల్డర్‌లో పెట్టి కుటుంబసభ్యులకు ఇవ్వాలి. గతంలో ఇలాంటి ప్రమాదమే సంగారెడ్డిలో జరిగితే వారం రోజుల్లో రూ.5 లక్షల ఎక్స్ గ్రేషియా, సర్టిఫికెట్లు ఇంటికి వెళ్లి ఇచ్చినం. నెల గడుస్తున్నది తప్ప ఎప్పుడైనా ఈ ఘటన మీద సమీక్ష చేసావా..? ఢిల్లీకి వెళ్లడం రావడం తప్ప ఏనాడైనా బాధతో ఒక రివ్యూ అయినా చేసావా..? ఎస్ఎల్బీసీ ఘటన జరిగి 150 రోజులు అయినా శవాలు బయటికి రావడంలేదు. వారు చనిపోయారో, బతికి ఉన్నారో తెలియదు. సిగాచి ఘటనలో 8 మంది శవాలు ఇవ్వలేదు. బొక్కలు ఇవ్వలేదు. బూడిద ఇవ్వలేదు' అని హరీశ్‌రావు విమర్శించారు. 'ప్రమాదాలు జరగకుండా చర్యలు తీసుకోవడంలో రేవంత్ ప్రభుత్వం వైఫల్యం. ప్రమాదాలు జరిగినప్పుడు సకాలంలో స్పందించడంలో రేవంత్ ప్రభుత్వం వైఫల్యం. మృతదేహాలు అప్పగించడంలో రేవంత్ ప్రభుత్వం వైఫల్యం. పరిహారం చెల్లించడంలో రేవంత్ ప్రభుత్వం ఘోర వైఫల్యం. బాధితులను సకాలంలో మంచి ఆసుపత్రులకు చేర్చి ఉంటే ఆరు ప్రాణాలు దక్కేవి. ఆసుపత్రిలో చేరాక సరైన వైద్యం అందక ఆరుగురు చనిపోయారు. ఇప్పటికీ 14 మంది ఆసుపత్రిలో ఉంటే, అందులో ఐదుగురి పరిస్థితి విషమంగా ఉంది. వారు చావుబతుకుల్లో కొట్టుమిట్టాడుతున్నరు. వారికైనా మంచి వైద్యం అందించు. నీ కుటుంబసభ్యులు ఆసుపత్రిలో ఉంటే ఇట్లనే చూస్తవా..? కాపాడుకోవా..? ఎస్ఎల్బీసీ ఘటన జరిగితే హెలికాప్టర్లు వేసుకొని వెళ్లారు తప్ప డెడ్ బాడీలు తేలేదు. చేపలు మంచిగుంటయని ఓ మంత్రి చేపల పులుసు తిన్నడు. పెట్టిన డేట్లు మారాయి తప్ప, డెడ్ బాడీలను బయటికి తేలేదు. ఎస్ఎల్బీసీ, సిగాచి ఘటనల్లో ప్రభుత్వ బాధ్యతారాహిత్యం స్పష్టంగా కనిపిస్తున్నది. ప్రభుత్వానికి వ్యతిరేకంగా మాట్లాడితే, సోషల్ మీడియాలో పోస్టులు పెడితే జైళ్లలో పెడతావు. కేసులు పెడతావు. 54 మంది ప్రాణాలు బలితీసుకున్న కంపెనీపై మాత్రం కేసు పెట్టవు. ఎస్ఎల్బీసీ ఘటన జరిగితే సమన్వయం చేయలేదు. సొరంగం భవిష్యత్తు ప్రశ్నార్థకం అయ్యింది. ఎస్ఎల్బీసీలో ఆరు శవాలు, సిగాచిలో 8 మంది శవాలు మొత్తం 14 శవాలు ఏమయ్యాయి..? మిస్సింగ్ అని ఎలా తప్పించుకుంటారు..? బాధితుల గోస వినపడటం లేదా..? సీఎం ఇలాంటి విషయంలో బాధ్యతారాహిత్యంగా ఉండటం సరికాదు. ఇప్పటికైనా కళ్ళు తెరువాలి. రాష్ట్ర ప్రభుత్వం స్పందించకుంటే బీఆర్ఎస్ తరఫున పోరాటం తీవ్రతరం చేస్తాం' మాజీ మంత్రి హరీశ్‌రావు హెచ్చరించారు.

# సృష్టి కథ.. ఇంతింత కాదయా

-మొదటిపేజీ తరువాయి

బోర్డులు మాయం కావడం గమనార్హం. ఉదయం 11గం. అయినా సిబ్బంది సెంటర్‌కు రాలేదు. మరోవైపు ల్యాబ్ ఇంఛార్జి కోసం పోలీసులు గాలింపు చేపట్టారు.

యూనివర్సల్ సృష్టి ఫెర్టిలిటీ సెంటర్ పై వచ్చిన ఆరోపణలపై అధికారులు చర్యలు సిద్ధం అవుతుండగా.. డాక్టర్ కరుణ, డాక్టర్ వైశాలి, మిగతా సిబ్బంది సైతం అజ్ఞాతంలోకి వెళ్లినట్లు సమాచారం. మరోవైపు.. జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారులు సెంటర్ వద్దకు చేరుకుని పరిశీలనలు జరుపుతున్నారు.

సృష్టి ఫర్టిలిటీ సెంటర్ కేసులో దర్యాప్తు లోతుల్లోకి వెళ్లే కొద్దీ.. సంచలన విషయాలు వెలుగులోకి వస్తున్నాయి. మరొకరి వీర్యకణాలతో సంతానం కలిగించడం లాంటి గలీజు దందా ఓ కేసు ద్వారా బయటపడింది. సికింద్రాబాద్‌లో ఇది చోటు చేసుకోగా.. అటుపై విజయవాడ, విశాఖపట్నంలో సెంటర్‌లలోనూ ఇంతకు మించే వ్యవహారాలు జరిగాయని తేలింది. వేరే మహిళకు పుట్టిన బిడ్డను తీసుకొచ్చి.. సరోగసి ద్వారా పుట్టిందని నమ్మించే ప్రయత్నాలు జరిగాయని వెల్లడైంది. గతంలోనూ ఈ సెంటర్లపై ఇలాంటి ఆరోపణలే వచ్చాయి. పేద మహిళలకు డబ్బు ఆశ చూపి సరోగసికి ఒప్పించి పిల్లలు లేని వారి నుంచి లక్షలు రూపాయలు వసూలు చేసింది డాక్టర్ నమ్రతా. ఢిల్లీకి చెందిన గర్భిణిని ఫ్లైట్‌లో విశాఖకు తీసుకొచ్చి .. కోల్‌కతాలోని ఓ దంపతులకు సరోగసి బిడ్డగా అప్పగించింది. ఇందుకుగానూ రూ.30 లక్షలు వసూలు చేసి.. ఇదే విధంగా కోట్ల రూపాయల దందా చేసినట్లు తేలింది. దీంతో ఆమెపై కేసు నమోదు కావడంతో పాటు సెంటర్‌లకు సీజ్ పడడం, ఆమె లైసెన్స్‌లు రద్దు కావడం జరిగిది. అయితే..




**తీగలాగితే..**

సికింద్రాబాద్ యూనివర్సల్ సృష్టి ఫెర్టిలిటీ కేంద్రం ఘటనతో.. శనివారం ఉత్తర మండలం డీసీపీ సాధనరష్మి పెరుమాళ్, డీఎంహెచ్‌వో డాక్టర్ వెంకటి, రెవెన్యూ అధికారులు తనిఖీలు చేపట్టారు. నిబంధనలకు విరుద్ధంగా వీర్య సేకరణ, ఐవీఎఫ్, సరోగసీ విధానం తదితర అంశాలను అధికారులు గుర్తించారు. ఇదే సమయంలో విశాఖపట్నం, విజయవాడల్లోనూ సోదాలు చేపట్టారు. ఏపీ, తెలంగాణ, ఒడిశా, కోల్‌కతాలలో యూనివర్సల్ సృష్టి ఫెర్టిలిటీవారు బ్రాంచీలు నిర్వహిస్తున్నట్టు నిర్ధారణకు వచ్చారు. ఆసుపత్రి నిర్వాహకులపై గతంలో హైదరాబాద్ కేపీహెచ్‌బీ, గోపాలపురం పోలీస్‌స్టేషన్లలో కేసులు నమోదయ్యాయి. నమ్రత వైద్యురాలి లైసెన్స్ రద్దు చేసినా(గతంలో) మరొక వైద్యురాలి పేరుతో అక్రమ సరోగసీ దందా కొనసాగిస్తున్నట్టు పోలీసులు ప్రాథమికంగా గుర్తించారు. ఈ తరుణంలో.. సృష్టి ఫెర్టిలిటీ సెంటర్ ఆగడాలపై పోలీసుల ఆరాలు తీయగా షాకింగ్ విషయాలు వెలుగు చూశాయి. వ్యాపార అభివృద్ధి కోసం బీహార్ నుంచి పూజారులను రప్పించి మరీ 9 రోజులపాటు నమ్రత హెూమాలు చేయించింది. బెజవాడ సృష్టిలో.. డాక్టర్ కరుణ, డాక్టర్ సోనాలి, డాక్టర్ వైశాలి ఆధ్వర్యంలో సెంటర్‌ను నమ్రత నడిపిస్తోంది. ఇటు విశాఖలోనూ మహారాణిపేట పీఎస్ పరిధిలోని సెంటర్‌లో అధికారులు తనిఖీలు నిర్వహించారు. 2023లోనే వీటి లైసెన్లు ముగిశాయి. అయినా కూడా రెండు ఫ్లోర్‌లలో అనధికార సెంటర్లు నడుపుతున్నట్లు గుర్తించారు. అక్కడి మేనేజర్ కళ్యాణిని అదుపులోకి తీసుకుని.. కీలక రికార్డులు స్వాధీనపర్చుకున్నారు. ఇక్కడా ఇతర డాక్టర్ల లైసెన్స్‌ల మీద నమ్రత నడిపిస్తున్న దందా బయటపడింది.

**నమ్రతకు నమ్మిన బంటుగా కల్యాణి..**

విశాఖ సృష్టి ఫెర్టిలిటీ సెంటర్‌లో మేనేజర్‌గా పని చేసిన కల్యాణి అరాచకాలు ఇప్పుడు వెలుగులోకి వచ్చాయి. పేద మహిళలకు డబ్బు ఆశ చూపడంలో కల్యాణి నెట్ వర్క్ కీలకమని, వాళ్లకు బ్రెయిన్‌వాష్ చేయడంలో కల్యాణి సిద్ధహస్తురాలిగా మారిందని పోలీసులు గుర్తించారు. 2020 నుంచి నమ్రతతో కలిసి పని చేస్తున్న కల్యాణి.. గతంలో ఓ ఆసుపత్రిలో నర్సుగా పనిచేసింది. అయితే ఈ ఐదేళ్లలో నర్సు నుంచి ఏకంగా ఓ యూనిట్ మేనేజర్‌గా ఆమె ఎదిగడం కొసమెరుపు.

## ప్రత్యేక రైలులో ఢిల్లీకి!

సచివాలయంలో మంత్రివర్గ సమావేశం సుమారు 5 గంటల పాటు జరిగింది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో బీసీ రిజర్వేషన్ల అంశంపై ప్రధానంగా చర్చించారు. గవర్నర్ వద్దకు పంపిన ఆర్డినెన్స్ అంశం సమావేశంలో చర్చకు వచ్చింది. దీంతో పాటు ఎంబీబీఎస్ కౌన్సెలింగ్‌కు సంబంధించిన స్థానికత అంశంపై కూడా కేబినెట్‌లో చర్చించారు. ఏజీని కలిసిన మంత్రి దామోదర : స్థానికత అంశంపై స్పష్టత కోసం వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ, సమావేశం మధ్యలోనే ఏజీ సుదర్శన్‌రెడ్డిని కలిసేందుకు వెళ్లారు. రాష్ట్ర విద్యార్థుల ప్రయోజనాలు కాపాడాలని ఏజీకి మంత్రి విజ్ఞప్తి చేశారు. సుప్రీంకోర్టులో ఈ మేరకు వాదనలు వినిపించాలని సూచించారు. అవసరమైతే సీనియర్ న్యాయవాదుల సహకారం తీసుకోవాలని మంత్రి కోరారు. స్థానికత అంశంపై సుప్రీంకోర్టులో వాదనలు : స్థానికులకే మెడికల్ సీట్లు దక్కేలా ప్రభుత్వం గతేడాది జీవో 33ను తీసుకొచ్చింది. అయితే స్థానిక కోటా సీట్లు తమకూ ఇవ్వాలని ఇతర రాష్ట్రాల్లో చదివిన విద్యార్థులు కోర్టును ఆశ్రయించారు. దీంతో స్థానికత అంశంపై సుప్రీంకోర్టులో వాదనలు కొనసాగుతున్నాయి. వచ్చేనెల 5న సుప్రీంకోర్టులో మరోసారి విచారణ జరగనుంది. ఈ నేపథ్యంలో సీఎం ఆదేశాల మేరకు మంత్రి, ఏజీని కలిసి, స్థానిక విద్యార్థుల ప్రయోజనాలు కాపాడాలని కోరారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కోరేవారు మాతో దిల్లీకి రావాలి : బీసీలకు 42 శాతం రిజర్వేషన్లకు భాజపా నేతలు తెలంగాణ శాసనసభలో ఆమోదం తెలిపి దిల్లీలో అడ్డుకుంటున్నారని మంత్రి పొన్న ప్రభాకర్ విలేకరుల సమావేశంలో విమర్శించారు. మంత్రివర్గ భేటీ అనంతరం ఆయన పలు విషయాలపై సచివాలయంలో మాట్లాడారు. వచ్చే నెల ఆగస్టు 5,6,7 తేదీల్లో భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము అపాయింట్ కోరామని చెప్పారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కోరేవారంతా తమతో కలిసి దిల్లీకి రావాలని మంత్రి పొన్నం ప్రభాకర్ పిలుపునిచ్చారు.

## ఆ నిధులు పక్కదారి పట్టించారు..

**హైదరాబాద్:** గిరిజన సంక్షేమం విషయంలో గత కేసీఆర్ ప్రభుత్వం చేసిన తప్పులను సరిదిద్దుతున్నామని మంత్రి సీతక్క స్పష్టం చేశారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం ఎస్టీ సబ్ ప్లాన్ నిధులను పక్కదారి పట్టించిందని ధ్వజమెత్తారు. ఆదివాసి గిరిజన ప్రాంతాలకు రోడ్లు, బ్రిడ్జిలు అవసరమని.. కానీ గతంలో నిధులు పక్కదారి పట్టించడంతో గర్భిణుల ప్రసవవేదన వంటి వార్తలు వస్తున్నాయని చెప్పుకొచ్చారు. హైదరాబాద్‌లో సోమవారం మంత్రి సీతక్క మీడియాతో మాట్లాడారు. ఏ ప్రభుత్వమైనా నిధులను పక్కదారి పట్టించవద్దని మంత్రి సీతక్క సూచించారు. ఎస్టీలకు కేటాయించిన నిధులను వారికే ఖర్చు చేయాలని కోరారు. కేటాయించిన నిధులను అదే అసెంబ్లీ నియోజకవర్గంలో, అదే జిల్లాలో సర్దుబాటు చేయాలి.. తప్ప మైదాన ప్రాంతాలకు తరలించవద్దని ఆకాంక్షించారు. సబ్ ప్లాన్ నిధులను పక్కదారి పట్టిస్తే ఏజెన్సీ ఏరియా వెనకబాటులోనే మగ్గిపోతుందని తెలిపారు మంత్రి సీతక్క. అందుకే ఎస్టీలకు కేటాయించిన ప్రతి పైసా వారికి ఖర్చు చేయాలని సూచించారు. ఎస్టీల్లో ఎక్కువమందికి ఉండటానికి ఇండ్లు లేవని తెలిపారు. కాబట్టి ఎస్టీల ఇండ్ల నిర్మాణం కోసం బడ్జెట్ నిధులను పెంచే అంశాన్ని పరిశీలిస్తున్నామని అన్నారు. ఎస్టీలకు ఇందిరమ్మ ఇండ్ల విషయంలో కనీస స్థల అర్హతను సడలించాలనే డిమాండ్ ఉందని గుర్తుచేశారు. సీఎం రేవంత్‌రెడ్డి దృష్టికి ఈ విషయాన్ని తీసుకెళ్లి పరిష్కరిస్తామని మంత్రి సీతక్క పేర్కొన్నారు.

## బనకచర్ల ప్రాజక్ట్ పనులు ఇంకా చేపట్టలేదు

-మొదటిపేజీ తరువాయి

ప్రాంత రాష్ట్రాలతో సంప్రదింపులు జరుపుతున్నట్లు పేర్కొన్నారు. సోమవారం రాజ్యసభలో కాంగ్రెస్ పార్టీ నేత, ఎంపీ అనిల్ కుమార్ యాదవ్ అడిగిన ఒక ప్రశ్నకు సమాధానంగా కేంద్ర జల శక్తి మంత్రి రాజ్ భూషణ్ లిఖిత పూర్వకంగా సమాధానమిచ్చారు. సముద్రంలోకి వృథాగా వెళ్లే గోదావరి మిగులు జలాలను రాయలసీమకు తరలించి.. సస్యశ్యామలం చేయాలని చంద్రబాబు సారథ్యంలోని కూటమి ప్రభుత్వం సంకల్పించింది. ఆ క్రమంలో గోదావరిపై బనకచర్ల ప్రాజెక్ట్‌ను రూ. 81,900 కోట్లతో నిర్మించాలని నిర్ణయించింది. దీనిపై తెలంగాణ ప్రభుత్వం తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేసింది. ఆ క్రమంలో అఖిల పక్షం ఏర్పాటు చేసి.. ఈ ప్రాజెక్ట్ నిర్మాణానికి వ్యతిరేకంగా తీర్మానం చేశారు. అనంతరం సీఎం రేవంత్ రెడ్డి సారథ్యంలోని పలువురు మంత్రులు ఢిల్లీలోని కేంద్ర జలశక్తి శాఖ మంత్రి సీఆర్ పాటిల్‌ను కలిసి.. బనకచర్ల నిర్మాణాన్ని అడ్డుకోవాలని.. ఈ ప్రాజెక్ట్ నిర్మాణం వల్ల తెలంగాణకు భవిష్యత్తులో కలిగే సమస్యలను వివరించింది. దీంతో ఈ ప్రాజెక్ట్ నిర్మాణానికి ఏపీ ప్రభుత్వం సమర్పించిన దస్త్రాన్ని కేంద్రం జలశక్తి మంత్రిత్వ శాఖ పక్కన పెట్టింది. ఆ తర్వాత.. ఇటీవల న్యూఢిల్లీ వేదికగా కేంద్ర జలశక్తి శాఖ మంత్రి సీఆర్ పాటిల్ అధ్యక్షతన తెలుగు రాష్ట్రాల సీఎంలు నారా చంద్రబాబు నాయుడు, రేవంత్ రెడ్డి సమావేశమయ్యారు. ఈ ప్రాజెక్ట్ నిర్మాణానికి సంబంధించిన పలు అంశాలు ఈ సందర్భంగా వీరు చర్చించారు. అనంతరం ఈ అంశంపై నిపుణులతో కూడిన కమిటీ ఏర్పాటు చేయాలంటూ ఈ భేటీలో కీలక నిర్ణయం తీసుకున్నారు. ఈ సమావేశానికి ఇరు రాష్ట్రాల భారీ నీటి పారుదల శాఖ మంత్రులతోపాటు వివిధ శాఖలకు చెందిన ఉన్నతాధికారులు హాజరయ్యారు.

## లోకల్‌బాడీ ఎన్నికల్లో బీసీలకు పెద్ద పీట వేస్తాం'

**హైదరాబాద్:** చిత్తశుద్ధితో బీసీల కోసం పనిచేసేది ప్రధాని నరేంద్ర మోదీనేనని తెలంగాణ బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్ రావు స్పష్టం చేశారు. బీసీ కమిషన్ తీసుకొచ్చింది మోదీనేనని ఆయన తెలిపారు. సోమవారం బీజేపీ రాష్ట్ర కార్యాలయం నుంచి మాట్లాడిన ఆయన.. ' కేసీఆర్ గతంలో ఎంబీసీ చైర్మన్ పెట్టి రూ.1000 కోట్లు కేటాయిస్తామన్నారు.. కానీ ఒక్క రూపాయి కూడా ఇవ్వలేదు. కేసీఆర్.. సమగ్ర కుల సర్వే చేశారు.. కానీ నివేదిక బయటపెట్టలేదు, తెలంగాణలో బీసీలు 52 శాతానికి పైగా ఉన్నారు. కేసీఆర్ కూడా 52 శాతం మంది కంటే ఎక్కువగా ఉన్నారని అసెంబ్లీలో నోరుజారారు. కానీ ఆయన 38 శాతం ఉన్నారని చెప్పాలని చూసి దొరికిపోయారు. ఇక కాంగ్రెస్ కుల గణన కొన్ని మండలాల్లో జరగనే లేదు. ఎలా పూర్తి చేశారు. నిజంగా రాష్ట్ర ప్రభుత్వం చేస్తే నిజాలు ఎందుకు బయటపెట్టలేదు. అందుకే కేంద్ర ప్రభుత్వం, జన గణనతో పాటు కుల గణన కూడా చేపట్టనుంది. రాష్ట్ర ప్రభుత్వం రిజర్వేషన్లు ఇచ్చినా ఇవ్వకున్నా.. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు పెద్దపీట వేస్తాం. 42 శాతం పక్కాగా ఓన్లీ బీసీలకే ఇస్తాం.. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అవగాహన లేకుండా మాట్లాడుతున్నారు' అని రాంచందర్ రావు విమర్శించారు.

## పాలన గాలికి.. ప్రగతి కాటికి.. ఇందిరమ్మ రాజ్యంలో ఇంటింటికీ మద్యం: కేటీఆర్

**హైదరాబాద్:** ఇందిరమ్మ రాజ్యంలో ఇంటింటికీ మద్యం అంటూ.. మేజర్ పంచాయతీల వరకే పరిమితమైన మద్యం దుకాణాలను పల్లెలకు విస్తరించాలన్న కాంగ్రెస్ ప్రభుత్వం నిర్ణయంపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ (%ఖు=%) మండిపడ్డారు. గతంలో మద్యం అమ్మకాలపై విమర్శలు చేసిన హస్తం పార్టీ, అధికారం దక్కించుకున్న తర్వాత ఆదాయం కోసం మద్యం అమ్మకాలనే నమ్ముకున్నదని ధ్వజమెత్తారు. నాగు ప్రగతి బాట పట్టిన తెలంగాణను తాగుబోతుల తెలంగాణగా మారుస్తున్నారని విమర్శించారు. మద్యం ప్రియుల బలహీనతను రాష్ట్ర ఖజానాకు ఆదాయ వనరుగా మార్చుకునేందుకు కుట్ర పన్నుతున్నదని ఆగ్రహం వ్యక్తం చేశారు. 'నాడు కేసీఆర్ పాలనలో పల్లె, పల్లెకు ప్రగతి రథచక్రాలు. ప్రతి చేనుకు నీళ్లు.. ప్రతి చేతికి పని. ఇంటింటికి తాగునీళ్లు.. ఆడబిడ్డలకు తప్పిన ఇబ్బందులు. నాడు ప్రగతిబాట పట్టిన తెలంగాణను తాగుబోతుల తెలంగాణగా మారుస్తున్నారని నిందలు. నేడు పల్లె, పల్లెలో మద్యం దుకాణాలు ఏర్పాటు చేసి మద్యం ప్రియుల బలహీనతను రాష్ట్ర ఖజానాకు ఆదాయ వనరుగా మార్చుకునే కుట్ర. అన్ని రంగాలలో తెలంగాణ ప్రగతిని దెబ్బతీసి .. ఇప్పుడు తీరిగ్గా ఆదాయం కోసం మద్యం అమ్మకాలను నమ్ముకున్న అసమర్థ కాంగ్రెస్ సర్కార్. ఏడాది క్రితం సగటున ఒక వ్యక్తి మద్యం కోసం చేసే ఖర్చు రూ.897. ఏడాదిన్నర కాంగ్రెస్ పాలనలో సగటున ఒక వ్యక్తి మద్యం మీద చేస్తున్న ఖర్చు రూ.1623కు పెరిగింది. లైసెన్స్ గడువు మూడేళ్లకు పెంచి, ధరఖాస్తు ధర రూ.3 లక్షలకు పెంచాలని నిర్ణయం. నాడు మద్యం అమ్మకాలపై విమర్శలు, నేడు అధికారం దక్కించుకుని ఆదాయం కోసం మద్యం అమ్మకాలనే నమ్ముకున్న కాంగ్రెస్ సర్కార్.

www.asthram.com RNI : TGTEL/25/A1872
సామాన్యుడి అస్త్రం తెలుగు దినపత్రిక

## జనగామ పట్టణంలో ధర్మకంచ ప్రాంత అభివృద్ధి మా ధ్యేయం

**జనగామ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొమ్మూరి ప్రతాప్ రెడ్డి ఆదేశానుసారం**

**జనగామ జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి, మాజీ మున్సిపల్ కౌన్సిలర్**



జనగామ,జులై 28 సామాన్యుడి అస్త్రం దిన పత్రిక

జనగామ పట్టణంలోని స్థానిక ధర్మకంచలో 13వ వార్డు అధ్యక్షులు మిద్దెపాక స్టాలిన్ ఆధ్వర్యంలో ఇందిరమ్మ ఇండ్ల లబ్ది దారుల ఇంటి నిర్మాణాన్ని ముగ్గు పోసి జిల్లా ప్రధాన కార్యదర్శి మేడ శ్రీనివాస్ ప్రారంభించారు
1, నల్ల గ్లోరి 2, తూడి రామారాణి 3, మహమ్మద్ అంజుమ్ 4, తోకల అన్నపూర్ణ ఇంటి నిర్మాణాలను ప్రారంభించి ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జనగామ పట్టణంలోని ఉన్న ప్రాంతాలలో కన్నా ముఖ్యంగా మన ప్రాంతమైన ధర్మకంచ ప్రాంతాన్ని పట్టణంలోనే ఆదర్శంగా తీర్చిదిద్దాలని సంకల్పంతో ముందుకు వెళుతున్నామని, పార్టీలకు అతీతంగా ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్ల సహకారం అందిస్తుందని అందుకు ధర్మకంచ ప్రాంత ప్రజలు సహకరించాలని ప్రస్తుతం ప్రభుత్వం ఇచ్చిన ఇండ్లు కాకుండా రానున్న కాలంలో ఎల్2లో ఇందిరమ్మ ఇండ్లకై అర్హులైన అనేక మందికి లబ్ధి చేకూర్చాలనే కృత నిశ్చయంతో ఉన్నామని వారు అన్నారు. ఇంకా వారు మాట్లాడుతూ ఇప్పుడు ముగ్గు పోసి ప్రారంభించిన ఇండ్ల నిర్మాణానికి ప్రభుత్వము దశలవారీగా డబ్బులు వెచ్చిస్తుందని కావున లబ్ధిదారులు త్వరగా పనులు పూర్తి చేసుకొని జనగమ పట్టణంలోని మొదటి ఇందిరమ్మ ఇంటి ప్రవేశాన్ని మన ప్రాంతం ఉండేలా లబ్ధిదారులు త్వరగా తన పనులు పూర్తి చేయాలని కోరారు ఈ కార్యక్రమంలో ఇందిరమ్మ కమిటీ సభ్యులు,13వ వార్డు యూత్ అధ్యక్షులు చింతల సాయి, ఎర్ర పరమేష్,తోకల హరీష్,జలిగం శివ, పానుగంటి ప్రసాద్,ఇరుగు శేఖర్ తదితరులు పాల్గొన్నారు

## బిజెపి ఆధ్వర్యంలో బతుకమ్మ కుంట పరిశీలన

జనగామ,జులై 28 సామాన్యుడి అస్త్రం దిన పత్రిక





జనగామ పట్టణంలోని బతుకమ్మ కుంట ఆవరణలో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాల భాగంగా మినీ నక్లెస్ రోడ్ నిర్మించడం దానికనుగుణంగా పాదచారులు నడుచుటకు వీలుగా ఫుట్ పాత్ నిర్మించడం అదేవిధంగా చిన్నపిల్లలు ఆడుకోవడానికి ఆట వస్తువులు వివిధ రకాల ఆట పరికరాలు ఏర్పాటుచేసి అమర్చడం హర్షించదగ్గ విషయం కానీ పరికరాలను నిర్మించడంలో చాలా జాప్యం జరుగుతున్నందున జనగామ పట్టణ ప్రజలకు ఆటలాడుకునే చిన్నపిల్లలు చాలా ఇబ్బంది కలుగుతుంది. త్వరితగతంగా ఈ పనులన్నీటిని పూర్తి చేయాలని బిజెపి పార్టీ తరుపున పట్టణ ప్రధాన కార్యదర్శి పెద్దోజు జగదీష్ డిమాండ్ చేస్తూ బతుకమ్మ కుంటని సందర్శించి అక్కడి పిల్లలను అక్కడి పని చేసే వారిని వివరాలు అడిగి తెలుసు కోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో బీజేపీ పట్టణ సహాయ కార్యదర్శి దూసరి శివకృష్ణ ఇతర బీజేపీ నాయకులు శేఖర్, నరేష్, రవి, రాజు, మొదలగువారు పాల్గొన్నారు

## ఘనంగా జనగామ జిల్లా స్థాయి అథ్లెటిక్స్ ఎంపికలు.



జనగామ,జులై 28 సామాన్యుడి అస్త్రం దిన పత్రిక

ఈరోజు స్థానిక మినీ స్టేడియం ధర్మకంచలో జనగామ జిల్లా స్థాయి 8 10, 12, 14, 16, 18, 20 మరియు మెన్ వుమెన్ల అథ్లెటిక్స్ ఎంపికలు ఘనంగా జరిగినవి, ఈ ఎంపికలకు జిల్లా నలుమూలల నుండి దాదాపు 650 మంది బాల బాలికలు వివిధ అథ్లెటిక్స్ పోటీలలో పాల్గొన్నారు, ఈ పోటీలను జనగామ జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ అధ్యక్షులు శ్రీ పెద్ది వెంకటనారాయణ గౌడ్ జెండా ఊపి ప్రారంభించారు, ఈ పోటీలలో 40 మంది బాలబాలికలు రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారు, వీరు ఆగస్టు 3 మరియు 4 తేదీన జవహర్లాల్ నెహ్రూ స్టేడియం హనుమకొండలో జరిగే 11వ రాష్ట్రస్థాయి సౌత్ జోన్ ఛాంపియన్షిప్లో పోటీలలో పాల్గొంటారని జనగామ జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి గంగిశెట్టి మనోజ్ కుమార్ ఒక ప్రకటనలో తెలియజేశారు, ఈ ఎంపికలలో జనగామ జిల్లా అసోసియేషన్ కోశాధికారి శ్రీ ఆవుల అశోక్, చంద్రశేఖర్ రెడ్డి, రవీంద్ర ప్రసాద్, మరియు వ్యాయామ విద్య ఉపాధ్యాయులు దేవ్ సింగ్, కుమార్ దిలీప్, ముజీబ్, సాయి, వేణు, ప్రణీత తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికల కోసం పార్టీ శ్రేణులను సంసిద్ధత

జనగామ,జులై 28 సామాన్యుడి అస్త్రం దిన పత్రిక



ఈరోజు జనగామ ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీసులో బచ్చన్నపేట మండలం క్లస్టర్ ఇంచార్జిల సమీక్ష సమావేశం నిర్వహించారు స్థానిక సంస్థల ఎన్నికల కోసం బిఆర్ఎస్ పార్టీ శ్రేణులను సంసిద్ధత చేయడానికి గాను జనగామ శాసనసభ్యులు పల్లా రాజేశ్వర్ రెడ్డి ఆదేశాల మేరకు బచ్చన్నపేట మండలంలో వివిధ గ్రామాల్లో పర్యటించిన క్లస్టర్ ఇన్చార్జిల సమావేశం సోమవారం జనగామ ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీసులో నాయకులు సమీక్ష సమావేశం నిర్వహించారు ఈ సమావేశంలో బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు బచ్చన్నపేట మండలం స్పెషల్ ఇన్చార్జిగా ఉన్నటువంటి గద్దల నర్సింగరావు మరియు రైతు సమన్వయ సమితి మాజీ జనగామ జిల్లా అధ్యక్షులు ఇ. రమణా రెడ్డి గార్లకు వివిధ గ్రామాల క్లస్టర్ ఇన్చార్జులు వారి దృష్టికి వచ్చిన సమస్యల్ని సమాచారాన్ని రాతపూర్వకంగా వారికి అందజేయడం జరిగింది ఈ సమావేశంలో ఉడుగుల కృష్ణయ్య జూకంటి శ్రీశైలం. ఉడుగుల నరసింహులు. ముస్త్యాల దయాకర్. యాదగిరి. ధర్మపురి శ్రీను. యాకుబ్ పాషా. దండు ఉపేందర్. తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా గ్రీన్ ఇండియా చాలెంజ్ 8 వ ఎడిషన్




గజ్వెల్ నియోజకవర్గంలో సిద్దిపేట జిల్లా హరితసేన ఇంచార్జ్ చెప్యాల రాజేశ్వర్ రావు గారి ఆధ్వర్యంలో %మీజ% యాదవ రెడ్డి గారు లోగోని లాంచ్ చేసి మొక్కలు నాటి ప్రారంభించడం జరిగింది. గ్రీన్ ఇండియా చాలెంజ్ అందరి అవసరం దీన్ని మరింత ముందుకు తీసుకువెళ్దామని పిలుపునిచ్చిన యాదవ్ రెడ్డి ఏడు వసంతాలుగా విజయవంతంగా ముందుకు వెళుతున్న గ్రీన్ ఇండియా చాలెంజ్ ఎనిమిదవ ఎడిషన్ కీసర గుట్టలో మాజీ రాజ్యసభ సభ్యులు జోగినపల్లి సంతోష్ కుమార్ గారి చేతులమీదుగా ఘనంగా ప్రారంభమైంది.భారతదేశాన్ని పచ్చదనంతో నింపాలన్న లక్ష్యంతో ఈ కార్యక్రమం ప్రారంభమైంది.ఒకరు మూడు మొక్కలు నాటి మరో ముగ్గురికి చాలెంజ్ విసిరి మూడు మొక్కలు నాటాల్సిందిగా చాలెంజ్ విసరగా అది నేడు 20 కోట్లకు పైగా మొక్కలు నాటిన బృహత్కర కార్యక్రమం అయింది. సామాన్యుల నుండి సినీ ప్రముఖులు, రాజకీయాలకతీతంగా , కవులు, కళాకారులు ప్రతి ఒక్కరి భాగస్వామ్యంతో ఒక యజ్ఞంలా కొనసాగుతుంది అన్నారు. ఈ కార్యక్రమం లో హరితసేన గజ్వెల్ మండల కోర్డినేటర్ రాచకొండ మహేష్, ములుగు మండల కోర్డినేటర్ శ్రీనివాస్ గౌడ్, నవీన్ గౌడ్, సురేష్ గౌడ్, కార్తీక్, వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రేమ వ్యవహారమే ప్రాణం తీసిందా?

**యువతి మృతిలో అనుమానాలేన్నో..?**

**అక్క ప్రేమ వ్యవహారమే తమ్ముడికి ఆగ్రహానికి కారణం అవుతూ హత్యకు దారి తీసిందా..?**

**పరారిలో ఉన్న తమ్ముడె హత్యకు కారకుడన్న అనుమానాలు వ్యక్తం చేస్తున్న కుటుంబ సభ్యులు..**

**కొత్తూరు కేంద్రంలో పెంజర్ల గ్రామంలో వెలుగు చూసిన ఘటన...**

సామాన్యుడి అస్త్రం - షాద్ నగర్:

తోడబుట్టిన తమ్ముడే అక్కను హంతమొందించాడా అక్క అనుమానస్పద మృతి అనంతరం తమ్ముడు కనిపించక పోవడం కుటుంబ సభ్యులు చేస్తున్న ఆరోపణలలు



బలానన్ని చేకూరుస్తున్నాయి..వివరాల్లోకి వెళితే రంగారెడ్డి జిల్లా కొత్తూరు మండలం కేంద్రంలో పెంజర్ల గ్రామంలో గత మూడు సంవత్సరాల క్రితం అదే గ్రామానికి చెందిన ఈర్లపల్లి దినేష్ అనే యుకుడిని మృతురాలు రుచిత ప్రేమించడంతో ఆ ఘటన పై ఇరువురు గ్రామస్థుల సమక్షంలో ప్రేమ వ్యవహారాన్ని రాజి కుదుర్చి ఇరువురుకి ప్రేమకు చరమ గీతం పాడారు..ఇది మరల పునరావృతం కావొద్దని ఒప్పందం కుదుర్చారు. మూడేళ్ళ అనంతరం మరల తిరిగి మృతురాలు రుచిత దినేష్ తో ఇంట్లో కుటుంబసభ్యులు ఎవరు లేని సమయంలో ఫోన్లో సంభాషించడం గమనించిన తమ్ముడు అక్కను వరించాడు.. ఇదే క్రమంలో ఇరువురి మధ్య ఏం జరిగిందో కానీ అక్క వ్యవహారంపై ఆగ్రహానికి గురైన తమ్ముడి క్షనికవేషంలో గొంతు నులిమి హతమార్చిన ఆనవాలు కనిపించడం యువతి మృతి చెందిన ఘటనకు ఎన్నో అనుమానలు రేకెత్తిస్తుంది. పెంజర్ల గ్రామంలో నేడు చోటుచేసుకున్న ఘటన రోహిత్ కనిపించక పోవడం మృతురాలి కుటుంబ సభ్యులకు బలాన్ని చేకూరుస్తున్నాయి.చూడాలి మరి పరారిలో ఉన్న రోహిత్ పోలీసులకు ఎప్పుడు పట్టు పడుతాడో ఈ వ్యవహారంలోని వాస్తవం ఎప్పుడు తేటతీలమవుతుందో వెయిట్ అండ్ వాచ్....

## జనగామ జిల్లాలో వికలాంగుల మోటార్ వెహికల్స్ మంజూరు

జనగామ,జులై 28 సామాన్యుడి అస్త్రం దిన పత్రిక



జనగామ జిల్లాలో వికలాంగుల మోటార్ వెహికల్స్38 మంజూరు అయ్యాయి అర్హత కలిగిన వికలాంగులను ఎంపిక చేయాలి దాని గురించి పై విషయానుసారముగా తమరికి తెలియజేయునది ఏమనగా స్కూటీ ల కొరకు అప్లికేషన్ పెట్టడం జరిగింది అప్లై చేసుకున్న వారికి ఈనెల జూలై 16వ తేదీ డిడబ్ల్యూఓ ఆఫీసు నుండి మాకు ఫోను చేయడం జరిగింది అప్లై చేసుకున్న వారందరూ 17వ తేదీన కలెక్టరేట్లో స్కూటీ ల వెరిఫికేషన్ ఉందని మధ్యాహ్నము2 గంటలకు రావాలని చెప్పారు మేము వెళ్ళాము జిల్లా అదనపు కలెక్టర్ పింకేష్ కుమార్ సారు. డిఎంహెచ్ఓ ఆర్టీవో.డిడబ్ల్యుఓ ఆధ్వర్యంలో బిసి. ఎస్సీ.ఎస్టి. ఓసి. కేటగిరి వైజ్ గా పిలిచి అదనపు కలెక్టర్ పింకేష్ కుమార్ సార్. అందరి సమక్షంలో డ్రా తీయడం జరిగింది డ్రాలో మా పేర్లు వచ్చాయి 4 రోజుల తర్వాత డ్రా దార పంపిణీ చేసిన లిస్టు రద్దుచేసి.డిడబ్ల్యుఓ మేడము ఎవరికి ఇన్ఫర్మేషన్ ఇవ్వకుండా జాబితా ఎంపిక చేశారు .మేమ్ము అర్హులైన వికలాంగులము మరియు నిరుద్యోగులము మేము డిగ్రీ .పీజీ. ఎస్ ఎస్ సి. చదువుకున్నాము మాకు ఎలాంటి ఉపాధి లేదు నిరుద్యోగులము మాకు నడవడానికి ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొంటున్నాము జనగామ జిల్లాలో 38 మోటార్ వెహికల్స్ మంజూరయ్యాయి. దీనికి 88 మంది మోటార్ వెహికల్స్ కు దరఖాస్తు చేసుకున్నారు వికలాంగులకు ఉచితంగా అందించే పరికరాలలో రాష్ట్ర ప్రభుత్వము ఇచ్చిన గైడ్లైన్స్ ప్రకారం కాకుండా తమ సొంత ఆలోచనతో చేసిన గైడ్లైన్స్ లను అమలుపరిచి అలాగే ప్రభుత్వం ఇచ్చిన గైలెన్స్ లో లేని విధంగా పరికరాల కోసము అప్లై చేసుకున్న వికలాంగుల అభ్యర్థులను ఎంపిక చేశారని ఆరోపించారు వికలాంగుల విద్యార్హతలు వైఖల్యము పర్సంటేలను మరియు ఉపాధి అర్హతను పరిగణలోకి తీసుకొని ప్రభుత్వము గైడ్లైన్సు ప్రకారము పరికరాలను ఎంపిక చేయాలి కానీ మన జనగామ జిల్లాల్లో మాత్రము ప్రభుత్వ గైడ్లైన్స్ కు విరుద్ధంగా అభ్యర్థులను ఎంపిక చేశారని దరఖాస్తు చేసి వికలాంగులందరికీ పరికరాలు అందించాలని డిమాండ్ చేస్తున్నాము కార్యక్రమంలో తెలంగాణ వికలాంగుల వేదిక అధ్యక్షులు. మేకల సమ్మయ్య. బొట్ల సుమతి. దామెర రమేష్. పెండ్యాల ఆంజనేయులు. సీటకోడూరు ఐలేష్. రాస మహేందర్. కనుకల రాజమల్లయ్య. రాజు

## హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డిపై తప్పుడు ప్రచారాలు, అసభ్య పోస్టులు

సామాన్యుడి హాస్త్రం ప్రతినిధి హుజురాబాద్




కాంగ్రెస్ నాయకులు సోషల్ మీడియాలో అసభ్యమైన వ్యాఖ్యలు, అధికారిక పోస్టులు పెడుతున్నారని ఆరోపిస్తూ, కౌశిక్ రెడ్డి కుటుంబ సభ్యులను హానీ చేయాలని కుట్రలు జరుగుతున్నాయంటూ ఫిర్యాదు చేశారు. కాంగ్రెస్ పార్టీ రాజకీయ పరాజయాన్ని మూలంగా చేసుకుని, దమ్ము లేకుండానే ఇలాంటి చర్యలకు పాల్పడుతోందని బిఆర్ఎస్ నాయకులు అన్నారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి పరిపాలనపై నిలదీస్తున్న ఎమ్మెల్యేను లక్ష్యంగా చేసుకుని ఇలా బదనాము చేయాలన్నది కాంగ్రెస్ కుట్ర అని అన్నారు. ఇక నుంచి కుటుంబ సభ్యులపై పోస్టులు పెడితే చూస్తూ ఊరుకోబోమని బిఆర్ఎస్ నాయకులు హెచ్చరించారు.ఈ ఫిర్యాదు సమయంలో నియోజకవర్గంలోని కీలక బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## శంభుని గుడి ఛైర్మన్ ను సన్మానించిన బింగి శుభం

సామాన్యుడి అస్త్రం నిజామాబాద్ ప్రతినిధి:



నిజామాబాద్ జిల్లా కేంద్రంలో గల శంభుని గుడి ఛైర్మన్ గా ప్రమాణ స్వీకారం చేసిన బింగి మధుకు నిజామాబాద్ అసెంబ్లీ యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు బింగి శుభం ఆధ్వర్యంలో సన్మానించారు. సోమవారం శంభుని గుడి నూతన పాలకవర్గం ప్రమాణ స్వీకారం నిర్వహించారు. ఈ సందర్భంగా సీనియర్ కాంగ్రెస్ లీడర్ బింగి మధుకు సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.

www.asthram.com RNI : TGTEL/25/A1872
సామాన్యుడి అస్త్రం తెలుగు దినపత్రిక

# మండపేటను రాజమహేంద్రవరం జిల్లాలో విలీనం చేయాలి!

అస్త్రం తెలుగు దినపత్రిక

డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కొనసీమ జిల్లా. మండపేట మండపేట నియోజకవర్గాన్ని రాజమహేంద్రవరం జిల్లా కేంద్రంగా గల తూర్పు గోదావరి జిల్లాలో విలీనం చేయడం తనకున్న ప్రధాన బాధ్యత అని రాష్ట్ర అంచనాల కమిటీ చైర్మన్, మండపేట ఎమ్మెల్యే వేగుళ్ళ జోగేశ్వరరావు పేర్కొన్నారు. మండపేట లయన్స్ క్లబ్ హాల్లో జేఏసీ కన్వీనర్ కామన ప్రభాకరరావు అధ్యక్షతన జరిగిన అఖిల పక్ష సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. సమావేశంలో తొలుత కామన మాట్లాడుతూ ఇప్పటి వరకు చేసిన పోరాటం, జరిగిన ఘటనలు గుర్తు చేశారు. గత ప్రభుత్వ హయాంలో సీఎం జగన్ మోహన్ రెడ్డి ను కలిసి ప్రజల ఆకాంక్ష తెలియజేద్దామని అనుకున్నా అందుకు అవకాశం లేకుండా పోయిందన్నారు. సీఎం అపాయింట్మెంట్ తీసుకోవడంలో ఎమ్మెల్సీ తోట త్రిమూర్తులు విఫలమయ్యారని పేర్కొన్నారు. మండపేట నియోజకవర్గ వైసీపీ నేత వేగుళ్ళ పట్టాభి రామయ్య చౌదరి, మున్సిపల్ చైర్మన్ పతివాడ రాణి లు మాట్లాడుతూ మొదటి నుండి తాము మండపేట ను రాజమహేంద్రవరం లో విలీనం చేయాలని కోరుకుంటున్నట్లు చెప్పారు. ఇప్పటికీ అదే మాటకు కట్టుబడి ఉన్నామన్నారు. ఎమ్మార్పీఎస్ నేత ధూళి జయరాజు మాదిగ, జనసేన పార్టీ నాయకులు నామాల చంద్రరావు, బీజేపీ నాయకులు కోన సత్యనారాయణ లు అదే డిమాండ్ వ్యక్తం చేశారు. మరి కొందరు నాయకులు మాట్లాడుతూ గతంలో రాయవరం, కపిలేశ్వరపురం మండలాల్లో కొందరు



వ్యతిరేకించడం జరిగిందని, ఒకవేళ వారికి ఇష్టం లేకపోతే వారిని వదిలేసి మండపేట టౌన్, రూరల్ మండలాన్ని రాజమహేంద్రవరం లో విలీనం చేయాలన్నారు. మండపేట ప్రెస్ క్లబ్ అధ్యక్షులు వేమగిరి నూకరాజు మాట్లాడుతూ గత నిర్ణయాలు పక్కన పెట్టి మరోసారి ప్రజాభిప్రాయ సేకరణ చేయాలన్నారు. నాయకుల ఇష్టాలతో సంబంధం లేకుండా ప్రజల అభిప్రాయాన్ని తెలుసుకోవాలన్నారు. మరో జర్నలిస్ట్ నేత సయ్యద్ హుస్సేన్ మాట్లాడుతూ తీర్మానాలు, ప్రజాభిప్రాయాలతో ఎలాంటి అవసరం లేదని, ఎమ్మెల్యే వేగుళ్ళ అనుకుంటే మరుక్షణం ఇది జరిగి తీరుతుందని ధీమా వ్యక్తం చేశారు. చివరగా ఎమ్మెల్యే వేగుళ్ళ మాట్లాడుతూ రాయవరం, కపిలేశ్వరపురం గ్రామాల ప్రజల అభిప్రాయాలు కూడా సేకరిద్దామని, అయితే మెజారిటీ గ్రామాలు కోరుకుంటే ఒకటి రెండు గ్రామాలు వద్దన్నా విలీనం జరిగి తీరుతుందన్నారు. రాష్ట్రం ఏ మూల ఏ పక్కన గ్రామాల విలీనం జరిగినా అందులో మొదటి వరుసలో, మొదటి ప్రయారిటీలో మండపేట ఉండి తీరుతుందన్నారు. మండపేట నియోజకవర్గ ప్రజలందరి ఆకాంక్షను, తన ఆకాంక్షను నెరవేర్చేందుకు తాను సదా సిద్ధంగా ఉన్నట్లు ప్రకటించారు. ఈ సమావేశంలో అఖిలపక్ష సభ్యులు వల్లూరి చిన్నారావు, గడి రాంబాబు, వాదా ప్రసాదరావు, మల్లువలస గణపతి, ఇమ్మిడిశెట్టి నాగ భూషణం, మద్దుల సుబ్బారావు, కరీం, బొబ్బా రామకృష్ణ, విజ్ఞాన రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

# సెల్ ఫోన్లు త్వరగా రికవరీ చేసిన పోలీస్ సిబ్బందిని అభినందించిన ఏసీపీ

సామాన్యుడి అస్త్రం

గజ్వేల్ డివిజన్ పరిధిలో గత కొన్ని రోజుల నుండి పడిపోయిన, దొంగలించబడిన (28) ఫోన్లను టెక్నాలజీతో రికవరీ చేసి పోలీస్ కమిషనర్ మేడమ్ గారి ఆదేశానుసారం గజ్వేల్ ఒక ఫంక్షన్ హాల్లో ఈరోజు గజ్వేల్ ఏసిపి నరసింహులు, సంబంధిత బాధితులకు అందజేశారు 28 ఫోన్ల విలువ 3, 30,000/- గజ్వేల్ ఏసిపి నరసింహులు, మాట్లాడుతూ సెల్ ఫోన్ ఎక్కడైనా పడిపోయిన, ఎవ్వరైనా దొంగలించకపోయినా వెంటనే సీఈఐఆర్ (సెంట్రల్ ఎక్విప్మెంట్ ఐడెంటిటీ రిజిస్టర్)లో డాటా నమోదు చేయాలి ఫోన్ రికవరీ చేసే అవకాశం ఎక్కువగా ఉంటుంది ఫోన్ దొరికిన బాధితులు మీ బంధువులలో, మీ గ్రామాలలో మీ స్నేహితులలో ఎవరిదైనా ఫోన్ దొంగతనం జరిగిన ఎక్కడైనా పడిపోయిన వెంటనే పోలీస్ స్టేషన్ కు వెళ్లి ఫిర్యాదు చేయాలి అనే విషయం పై వారందరికీ అవగాహన కల్పించాలని సూచించారు. సెల్ఫోన్ పోయిందా.. అయితే టెన్షన్ పడకండి.. వెంటనే సీఈఐఆర్ లాగిన్ అయి వివరాలు నమోదు చేసుకుంటే తొందర్లోనే ఫోన్ ఎక్కడుందో కనిపెట్టొచ్చని తెలిపారు. ప్రస్తుత రోజుల్లో చిన్నవాళ్ల నుంచి వృద్ధుల వరకు ప్రతిఒక్కరి జీవితంలో సెల్ఫోన్ ఒక భాగమైపోయింది. ఒక్కోసారి ఫోన్ కనిపించకపోయినా.. ఎక్కడైనా పోగొట్టు. కున్నా.. ఎవరైనా దొంగిలించినా.. ఆ బాధ వర్ణణాతీతం. ఈ సమస్యను అధిగమించేందుకు



కేంద్ర ప్రభుత్వం ఒక వెబ్ సైటను అందుబాటులోకి తీసుకొచ్చింది.. అదే సీఈఐఆర్ (సెంట్రల్ ఎక్విప్మెంట్ ఐడెంటిటీ రిజిస్టర్). సెల్ఫోన్ పోయిన వెంటనే సీఈఐఆర్ వెబ్సైట్ లో పూర్తి వివరాలు నమోదు చేస్తే వీలైనంత తొందరగా దొరికే అవకాశం ఎక్కువగా ఉంటుందని తెలిపారు. పడిపోయిన దొంగలించబడిన ఫోన్లు దొరికిన సంబంధిత బాధితులు ఆనందం వ్యక్తం చేసినారు పోయిన ఫోన్లు మళ్లీ దొరకదు అనుకున్నాము, కానీ పోలీసులు నూతన టెక్నాలజీ ఉపయోగించి ఫోన్లు రికవరీ చేసి అందించినందుకు సంబంధిత బాధితులు ఆనందం వ్యక్తం చేసి గజ్వేల్ డివిజన్ పోలీసులకు కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమంలో గజ్వేల్ ఇన్స్పెక్టర్ రవికుమార్, గౌరారం ఎస్ఐ కరుణాకర్ రెడ్డి, డివిజన్ పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# స్టేట్ లెవెల్ టైక్వాండో ఛాంపియన్షిప్

జనగామ,జులై 28 సామాన్యుడి అస్త్రం దిన పత్రిక

స్టేట్ లెవెల్ టైక్వాండో ఛాంపియన్షిప్ హైదరాబాద్లో నిర్వహించారు. అందులో జనగామ కు చెందిన టైక్వాండో స్టూడెంట్స్ పాల్గొని మెడల్స్ సాదించారు స్టేట్ లెవెల్ టైక్వాండో ఛాంపియన్షిప్ హైదరాబాద్లో నిర్వహించారు. అందులో జనగామ కు చెందిన టైక్వాండో స్టూడెంట్స్ పాల్గొని మెడల్స్ సాధించినవారు. టైక్వాండో అధ్యక్షులు చిట్ల జయ శ్రీ ఉపేందర్ రెడ్డి మాట్లాడుతూ మెడల్ సాధించిన స్టూడెంట్స్ కి కంగ్రాట్యులేషన్స్ చెప్పి జనగామ జిల్లా పేరుని స్పోర్ట్స్ లో మంచి గుర్తింపు తీసుకొస్తున్న స్టూడెంట్స్ కి అభినందించారు ఇంకా భవిష్యత్ తరాల్లో మంచి ఉన్నత స్థాయిలో ఉండాలని తెలియజేశారు. మాస్టర్ అబ్బాస్ మాట్లాడుతూ స్టేట్ లెవెల్ లో మెడల్ సాధించిన వారి క్యోరుగి సబ్ జూనియర్ విభాగంలో అండర్ 25 కేజీలలో సుకుమార్ సిల్వర్ మెడల్, 44 కేజీలలో సంతోష్ కుమార్ గోల్డ్ మెడల్, ఉదయ్ చరణ్ బ్రాంజ్ మెడల్ సాధించడం జరిగింది. సీనియర్ అండర్ 62 కేజీలలో బానోతు రుద్ర గోల్డ్ మెడల్, 46 కేజీలలో సిహెచ్ అఖిల సిల్వర్ మెడల్, 49 కేజీలలో అనూష బ్రాంజ్ మెడల్ సాధించడం జరిగింది. పుంసే అండర్ 40 లో ఎండి.అబ్బాస్ గోల్డ్ మెడల్ అండర్ 30 లో సేవియా నాయక్ బ్రాంజ్ మెడల్ సాధించడం జరిగింది. నాకు సపోర్ట్ చేస్తున్న మిత్రులు అందరికీ పేరుపేరునా



## పచ్చదనం ఒడిలో పొదిలి సబ్ రిజిస్టర్ కార్యాలయం

బ్రిటిష్ కాలం నాటి బూత్ బంగ్లాను మార్చిన సబ్ రిజిస్టర్ అధికారి..





(సామాన్యుడి అస్త్రం : జిల్లా స్టాఫ్ రిపోర్టర్)

సబ్ రిజిస్టర్ కార్యాలయానికి వచ్చే వారిని ప్రకృతి స్వాగతం కార్యాలయానికి వచ్చే వారికి ప్రాంగణంలో విశ్రాంతి కోసం బల్లాలు ఏర్పాటుకార్యాలయ ఆవరణలో అడుగుపెట్టి పచ్చదనాన్ని ఆస్వాదిస్తున్న ప్రజలు.బూత్ బంగ్లాను తలపించే సబ్ రిజిస్టర్ కార్యాలయంలో పచ్చటి మొక్కలు పెంచి ఆహ్లాదకర వాతావరణం నెలకొల్పిన సబ్ రిజిస్టర్ అధికారి.సబ్ రిజిస్టర్ కార్యాలయంలో ఆహ్లాదకర వాతావరణం నెలకొల్పిన సబ్ రిజిస్టర్ను అభినందిస్తున్న ప్రజలు. ప్రతి అధికారి తాము పనిచేసే కార్యాలయాల్లో పచ్చటి మొక్కలతో ఆహ్లాద వాతావరణం నెలకొల్పాలని కోరుతున్న ప్రజలు.

## ఎమ్మెల్సీ తోట త్రిమూర్తులకు మరొక కీలక పదవి కేటాయించిన రాష్ట్ర ప్రభుత్వం

అస్త్రం తెలుగు దినపత్రిక డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ



మండపేట ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సబార్డినెట్ కమిటీ చైర్మన్ గా రాష్ట్ర శాసనమండలి సభ్యులు తోట త్రిమూర్తులు ను రాష్ట్ర ప్రభుత్వం నియమించింది. పలు కమిటీల ఏర్పాటు లో భాగంగా ఈ కమిటీని రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసింది. సాధారణంగా అధికార పార్టీ ఏర్పాటు చేసిన కమిటీ అయినప్పటికీ ఏ పార్టీ అధికారంలో ఉన్నా ఒకటి రెండు పదవులను ప్రతిపక్ష పార్టీలకు అందిస్తుంది. అందులో భాగంగానే ఎమ్మెల్సీ తోట కు ఈ పదవి దక్కింది. కాగా తోట ఎంపికతో మండపేట నియోజకవర్గంలో వైసీపీ శ్రేణులు హర్షం వ్యక్తం చేస్తున్నాయి. తమ నాయకుడు సమర్థుడైన నేత కావడంతోనే ఈ అందలం దక్కిందని ఆనందం వ్యక్తం చేస్తున్నారు. తోట కి ఈ పదవి దక్కడం పట్ల మండపేట నియోజకవర్గ వైసీపీ నేత వేగుళ్ళ పట్టాభి రామయ్య చౌదరి, మున్సిపల్ ఛైర్మన్ పతివాడ రాణి, మున్సిపల్ కో ఆప్షన్ సభ్యులు రెడ్డి రాధాకృష్ణ, రాష్ట్ర కార్యదర్శి కర్రి పాపారాయుడు తదితరులు హర్షం వ్యక్తం చేశారు.

## అహ్మదీపూర్ గ్రామంలో ఘనంగా శ్రీ ఆంజనేయస్వామి ద్వితీయ వార్షికోత్సవ వేడుకలు





సామాన్యుడి అస్త్రం

భక్తులందరి సహకారంతో నిర్మించిన పూర్వ కాలం నుండి ఎంతో ప్రసిద్ధి చెందిన మహిమాన్వితమైన శ్రీ ఆంజనేయస్వామి దేవాలయ ద్వితీయ వార్షికోత్సవ పూజా కార్యక్రమాలు బెజగమ శ్రీ విశ్వనాథ శర్మ గారి ఆధ్వర్యంలో ఎంతో వైభవంగా జరిగాయి. సాయి భార్గవ శర్మ నిర్వహణలో మొదటగా గణపతి పూజ, ఆంజనేయ స్వామి వారికి పంచామృతలతో అభిషేకం, చేయడం జరిగింది. తదుపరి హెూమ గుండా కార్యక్రమం నిర్వహించి పూర్ణాహుతితో కార్యక్రమాలు దిగ్విజయంగా ముగిసిన తర్వాత భక్తులందరికి స్వామి వారి తీర్థప్రసాదాలు అందచేయడం జరిగింది. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఈ కార్యక్రమంలో పాల్గొన్న మాజీ మార్కెట్ కమిటీ మాదాసు శ్రీనివాస్ మాట్లాడుతూ ఎంతో ప్రాశస్త్యం కలిగిన ఆంజనేయ స్వామి దేవయలమునకు గతంలో తొగుట పీఠాధిపతి మాధవనంద స్వామిజీ గారి చేతులమీదుగా ఈ గుడి నిర్మాణం చేపట్టినా విషయాన్ని గుర్తు చేశారు. ఎంతో ఘనంగా ద్వితీయ వార్షికోత్సవ పూజ కార్యక్రమలు ఈరోజు నిర్వహించడం జరిగింది అన్నారు. ఇట్టి కార్యక్రమల నిర్వహణకు గాను సహకారాన్ని అందించిన భక్తులకు కృపకటాక్ష్యాలు లభించాలని అష్టైశ్వర్యాలతో ఆయురారోగ్యాలతో విరాజిల్లేలా చూడాలని శ్రీ వీరంజనేయా స్వామి వారిని వేడుకుంటూ అందరికి ధన్యవాదాలు తెల్పుతున్నట్లు వారు తెలిపారు ఈ కార్యక్రమంలో డాక్టర్ సుదర్శన్, చాడ శ్రీనివాస్ రెడ్డి, ఊడేం కృష్ణ రెడ్డి, రమేష్ గౌడ్, అహ్మద్, నిజామోద్దీన్, మల్లేశం గౌడ్, కుమార్ గౌడ్, కొండల్ రెడ్డి,స్వామి, తోట చంద్రశేఖర్, తోట సంతోష్, శ్రీనివాస్ చారి, మరియు భక్త బృందం, గ్రామస్థులు, తదితరులు పాల్గొన్నారు.

www.asthram.com RNI : TGTEL/25/A1872
సామాన్యుడి అస్త్రం
తెలుగు దినపత్రిక

# గిరిజన చట్టాలను అమ్ముకుంటున్న చందా లింగయ్య దొర

**గిరిజనేతరులకు ఆదివాసి చట్టాలు అడ్డుకావు అనడాన్ని తీవ్రంగా ఖండించిన ఆదివాసి సంక్షేమ పరిషత్ భద్రాద్రి జిల్లా కార్యదర్శి వాగుబోయిన శ్రీను**

**చీకటి ఒప్పందాలు ఎవరి కోసం, ఎవరి మెప్పు కోసం ఆదివాసీ సంక్షేమ పరిషత్ మణుగూరు డివిజన్ అధ్యక్షులు ఈసం సూర్య బాబు**

మణుగూరు, జులై 28 సామాన్యుడి అస్త్రం:



ది.28-07-2025 నాడు మణుగూరు మండల కేంద్రంలో జరిగిన ఆదివాసీ సంక్షేమ పరిషత్ సమావేశంలో వాగుబోయిన శ్రీను మాట్లాడుతూ అదివాసీల జీవితాలను ఫణంగా పెట్టి గిరిజన చట్టాలను అమ్ముకుంటున్న జాతీయ అదివాసి జేఏసీ అధ్యక్షులు చందా లింగయ్య దొర అని అన్నారు. ఆదివాసి నమాజం పై అవగాహన కలిగిన వ్యక్తి ఈ విధమైనటువంటి వ్యాఖ్యలు చేయడం ఆదివాసి సమాజానికి వెన్నుపోటు వంటిదే ఆయన వ్యాఖ్యలను ఆదివాసీ సంక్షేమ పరిషత్ సంఘం తీవ్రంగా ఖండిస్తుంది. ఆదివాసి జతికి నేనే పెద్ద దిక్కు జాతీయ ఆదివాసి జేఏసీ అధ్యక్షుడు అని చెప్పుకొనే చందా లింగయ్య దొర ఆదివాసి సమాజం, గిరిజన చట్టాలపై అవగాహనా కలిగిన వ్యక్తి గిరిజనులు, గిరిజన చట్టాలు గిరిజనేతరులకు అడ్డంకి కాదు మీరు ఏమైనా చేసుకోవచ్చు మీకు అండగా నేనుంటా అని వ్యాఖ్యానించడం అదివాసి సమాజాన్ని, ఆదివాసి చట్టాలను అమ్మకానికి పెట్టినట్టే అని మండిపడ్డారు. ఇప్పటికి ఏజెన్సీ ప్రాంతంలో ఉన్నటువంటి ప్రభుత్వ భూములు గిరిజనేతరుల ఆధీనంలోనే ఉన్నాయి. గిరిజన చట్టాలు వారికి చుట్టాలుగ పనిచేస్తున్నాయి. ఈ విధమైనటువంటి హామీలను ఇచ్చి అదివాసి సమాజానికి వెన్నుపోటు పొడవాలని చూస్తున్నట్లు ఉంది. ఎవరి మెప్పు కోసం ఈ హామీలను ఇస్తున్నారు. గిరిజన చట్టాలు గిరిజనేతర్లకు అడ్డు కావని చెప్పటానికి గిరిజన చట్టాలు లింగయ్య సొత్తా అని మండిపడ్డారు.

ఈ చీకటి ఒప్పందాలు ఎవరి కోసం, ఎవరి మెప్పు కోసం ఆదివాసీ సంక్షేమ పరిషత్ మణుగూరు డివిజన్ అధ్యక్షులు ఈసం సూర్య బాబు సందర్భంగా ఆయన మాట్లాడుతూ గిరిజనేతరుల సమావేశానికి ముఖ్య అతిధిగా జాతీయ ఆదివాసీ సంఘాల జేఏసీ అధ్యక్షుడు చందా లింగయ్య దొర పాల్గొని మాట్లాడిన విధానం చూస్తుంటే ఒక జాతీయస్థాయి నాయకుడు అని నిత్యం చెప్పుకునే ఆదివాసీ జాతీయ నాయకుడు ఈ విధంగా మాట్లాడడం ఎంతవరకు సమంజసం వారే ఆత్మ పరిశీలన చేసుకోవాలి గిరిజనేతరుల హక్కులకు భంగం కలగకుండా చూసుకుంటానని మీ హక్కులకు అండగా ఉంటానని హామీ ఇచ్చిన జాతీయ నాయకులు ఇప్పటికే జీవో నంబర్ 3 కొట్టుడు పోయి అదివాసి నిరుద్యోగులు ఎన్నో ఇబ్బందులు పడుతున్నారు. ఒక జాతీయ నాయకుడు ఇలా మాట్లాడడం వెనుక ఎవరికి లబ్ది చేకూరానుంది, ఎవరి రాజకీయలబ్ది కోసం, ఆదివాసీ చట్టాలను పణంగా పెట్టి ఇటువంటి వ్యాఖ్యలు చేశారో మన అదివాసి సమాజానికి సమాధానం చెప్పాలి. గిరిజనేతరుల హక్కుల కొరకు మాట్లాడేటప్పుడు మరి ఆదివాసి సంఘాల నాయకుడునని చెప్పుకోవడం ఎందుకు? దేశంలోని ఆదివానులను ఐక్యం చేస్తానని చెప్పుకోవడం ఎందుకు? ఆదివాసి సభలు నిర్వహించడం ఎందుకు? తక్షణమే అదివాసి చట్టాలు గిరిజనేతర్లకు అడ్డుకావని వ్యాఖ్యలను వెనక్కితీసుకొని ఆదివాసి నమాజానికి క్షమాపణ చెప్పాలని అదివాసీ సమాజం తరుపున డిమాండ్ చేస్తున్నాం అని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఆదివాసీ సంక్షేమ పరిషత్ మణుగూరు డివిజన్ ఉపాధ్యక్షుడు సోలం వెంకట రమణ మణుగూరు మండల అధ్యక్షుడు సోలం హరి శంకర్, ఆదివాసి నాయకుడు సోలం రమేష్ మరియు తదితరులు పాల్గొన్నారు.

# మద్యానికి ఉన్న మంత్రి విద్యాశాఖకు ఎందుకు లేదు?

**ఫీజు బకాయిల విడుదల పై ఎందుకు అంత నిర్లక్ష్యం.. ఏఐఎస్ఎఫ్ జిల్లా కోశాధికారి లద్దునూరి విష్ణు**

**జమ్మికుంట పట్టణ కేంద్రంలో ఏఐ.ఎస్.ఏఫ్ సమావేశం**

సామాన్యుడి అస్త్రం ప్రతినిధి హుజురాబాద్ నియోజకవర్గం ఇంచార్జ్




తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం 18 నెలల పాలనలో హానికర మద్యానికి మంత్రిని కేటాయించి భవిష్యత్తు విద్యార్థుల చదువులకు ప్రత్యేక మంత్రిని కేటాయించకపోవడం సిగ్గు చేటని,విద్యారంగ సమస్యలు పరిష్కారం కావడం లేదని, ఫీజు రియంబర్స్మెంట్ పథకాన్ని నిర్వీర్యం చేస్తూ, గురుకులాలను ఎత్తివేసే కుట్ర చేస్తూన్నారని వెంటనే స్కాలర్షిప్ ఫీజు రీయంబర్స్మెంట్ విడుదల చేయాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా కోశాధికారి లద్దునూరి విష్ణు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా విష్ణు మాట్లాడుతూ విద్యారంగ సమస్యలు పరిష్కారం చేయడంలో హామీలు అమలు చేయడంలో ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తుందని, పెండింగ్ లో ఉన్న ఫీజు రీయింబర్స్మెంట్ స్కాలర్షిప్ బకాయిల విడుదల లేక విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్న పట్టించుకోకుండా వారి చదువులకు నిధులు లేవు కానీ హెలికాప్టర్ లల్లో మంత్రులు దుబారాగా తిరగడానికి నిధులు వస్తున్నాయని, గురుకులాల్లో ఫుడ్ పాయిజన్ లు జరిగి విద్యార్థులు అనారోగ్య బారిన పడుతున్న వారిని పట్టించుకోవడం లేదని,ఫుడ్ పాయిజన్ సమస్యకు పరిష్కారం చూపడం లేదని, రాష్ట్రంలో విద్యా రంగానికి ప్రత్యేక మంత్రి లేకపోవడం ద్వారానే సమస్యలు పేర్కొన్నాయని సీఎం రేవంత్ రెడ్డి తన వద్ద విద్యాశాఖ పెట్టుకొని ఎవరిని కలవకుండా సమస్యలు పరిష్కరించడం లేదని, ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థలల్లో ఫీజుల దోపిడీ అరికట్టడంలో, విద్యా హక్కు చట్టం అమలు చేయడంలో, ఫీజుల నియంత్రణ చట్టాన్ని అమలు చేయకుండ ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తోందని, ఆర్టీసీ బస్సు పాస్ చార్జీలు పెంచి విద్యార్థులపై భారం మోపారని విద్యార్థులకు ఆర్టీసీలో ఉచిత రవాణా సౌకర్యం కల్పించాలని,ఎన్నికల హామీల్లో విద్యార్థులకు ఎలక్టిక్ స్కూటీలు, ల్యాప్ టాప్ లు ఇస్తామని చెప్పారని మరి నేటి ఎందుకు ఇవ్వడం లేదని, ప్రభుత్వం విద్యారంగ సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని, ప్రభుత్వం వారం రోజుల్లో ఫీజు బకాయిలు విడుదల చేయకపోతే ప్రభుత్వం పై మిలిటెంట్ ఉద్యమాలు నిర్వహిస్తామని విష్ణు హెచ్చరించారు . ఈ సమావేశంలో ఏఐఎస్ఎఫ్ నాయకులు అభిలాష్, నవీన్, కుమార్, రాజు, తదితరులు పాల్గొన్నారు.

# హుజురాబాద్ డివిజన్ ఎల్ఐసి ఏజెంట్ల ఎన్నికల్లో గెలుపొందిన సభ్యులను ఇల్లంతకుంట దేవస్థానంలో ఘన సన్మానం

సామాన్యుడి అస్త్రం ప్రతినిధి హుజురాబాద్ నియోజకవర్గం ఇంచార్జ్ :



హుజురాబాద్ డివిజన్ లో ఎల్ ఐ సి ఎన్నికలు జరిగాయి. హుజురాబాద్ డివిజన్ అధ్యక్షులుగా ముఖిరాల సంపత్ రావు ప్రధాన కార్యదర్శిగా మునిగాల సమ్మారావ్ కోశాధికారిగా గంట సంపత్ ఎన్నికయ్యారు ఈ సందర్భంగా వారు ఇల్లంతకుంట సీతారామచంద్ర స్వామి దేవస్థానంలో ప్రత్యేక పూజలు అర్చనలు నిర్వహించారు ఆలయ అర్చకులు శేషం రామాచార్యులు వారికి తీర్థ ప్రసాదాలను అందజేశారు అనంతరం ఆలయ చైర్మన్ ఇంగిలే రామారావు, ఎక్కటి సంజీవ రెడ్డి లు డివిజన్ అధ్యక్షులు సంపత్ రావు, సమారావ్, సంపత్, లను సీతారామచంద్రస్వామి చిత్రపటాలను అందజేసి శాలువాలతో ఘనంగా సన్మానించారు . ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ లీఆపి ఎల్ఐసి హుజురాబాద్ డివిజన్ అధ్యక్షులుగా మూడోసారి ఎన్నికైన ముగిరాల సంపత్ రావు, తోపాటు ప్రధాన కార్యదర్శి ,కోశాధికారిగా, ఎన్నికైన వారికి శుభాకాంక్షలు తెలుపుతూ లియాపీ ఎల్ఐసి ఏజెంట్లు ఎదుర్కొంటున్న సమస్యలను , యాజమాన్యం దృష్టికి తీసుకెళ్లి పరిష్కార దిశగా పనిచేయాలని ప్రతి ఏజెంట్ పాలసీలను పెంచాలని ఏజెంట్ ఎకనామికల్స్ సోర్స్ పెంచుకోవాలన్నారు బ్రాంచ్ లో 630 ఏజెంట్లు మూడోసారిగా ఎన్నుకున్నందుకు కృతజ్ఞతలు అని ఎల్ఐసి లిపియా ఏజెంట్ల సమస్యలను సమరస్యంగా మేనేజ్మెంట్ దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తానని అందరి సలహా సూచనల తీసుకొని ముందుకెళ్లి ఎల్ఐసి ని లబెడతామని అన్నారు. దీనికి ప్రతి ఒక్కరూ 50 పాలసీలు చేసి బ్రాంచ్ ను ముందుకు తీసుకెళ్లాలని అధ్యక్షుడు ముఖిరాల సంపత్ కోరారు. ఈ కార్యక్రమంలో ఎల్ఐసి ఏజెంట్స్ ఎక్కటి సంజీవరెడ్డి, ఆలయ ధర్మకర్త సింగిరెడ్డి గోపాల్ రెడ్డి, శ్రీనివాస్, దేవేందర్ రెడ్డి ,రాకేష్ తో పాటు పాల్గొన్నారు.

## గానుగుపహాడ్ చిటకోడూర్ బ్రిడ్జిలు నిర్మించాలని రిలే నిరాహారదీక్షలు




జనగామ,జులై 28 సామాన్యుడి అస్త్రం దిన పత్రిక

జనగామ కలెక్టరేట్ ఎదురుగా గానుగుపహాడ్, చిటకోడూరు బ్రిడ్జి నిర్మాణం పూర్తి చేయాలి అని రిలే నిరాహార దీక్ష కార్యక్రమం చెపట్టడం జరిగింది ఈ కార్యక్రమాన్ని బిఆర్ఎస్ మండల అధ్యక్షులు భైరగోని యాదగిరి గౌడ్ ప్రారంభించారు. ఈ దీక్ష కు వడిచెర్ల ఎంపీటీసీ గండి యాదగిరి సంఘీభావం తెలిపారు. ఈ రిలే నిరాహార దీక్షలో బ్రిడ్జి సాధన సమితి అధ్యక్షులు యాసారపు కర్ణాకర్, ప్రధాన కార్యదర్శి ఇరుగు సిద్దులు, జెరిపోతుల శ్యామ్,పొన్నగంటి చిరంజీవి,గానుగుపహాడ్ మాజీ సర్పంచ్ శ్రీనివాస్, ఎంపీటీసీ పద్మ బాలస్వామి, గ్రామ అధ్యక్షులు ఎడమ ఐలయ్య, కొౖర శంకర్ నాయక్, సిద్దులు, , సదానందం, నరేష్, రాజశేఖర్, అజిత్ బొట్ల రాజు పలు గ్రామాల ప్రజలు తదితరులు పాల్గొన్నారు

## ఇందిరమ్మ ఇండ్ల భూమి పూజ కార్యక్రమంలో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ నాయకులు



మణుగూరు, జులై 28 సామాన్యుడి అస్త్రం:

మణుగూరు మండలం సమితి సింగారం గ్రామపంచాయతీ పరిధిలో అశోక్ నగర్ గ్రామంలో తెలంగాణ రాష్ట్ర ప్రజా ప్రభుత్వం అర్హులైన లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్లను కేటాయించడం అయినది. ఈ సందర్భంగా ఇందిరమ్మ ఇండ్ల భూమి పూజ కార్యక్రమంలో పాల్గొన్న మండల కాంగ్రెస్ పార్టీ నాయకుడు గాండ్ల సురేష్ మాట్లాడుతు పేదవాడి చిరకాల కోరిక సొంత ఇంటికల ఆ కలను పదేళ్ల తర్వాత కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వం నెరవేర్చిందని,కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన నాటి నుండి పేద ప్రజల సంక్షేమం పైనే ప్రత్యేక దృష్టి సారించిందని, పేదవారికి రేషన్ కార్డులను ఇచ్చి వారి జీవితాల్లో వేలుగు నింపిన ప్రజా ప్రభుత్వాన్ని రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో ఆశీర్వదించి కాంగ్రెస్ పార్టీ తరపున పోటీ చేసే అభ్యర్థులను భారీమెజారిటీతో గెలిపించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఇందిరమ్మ కమిటీ సభ్యులు గద్దల ఆదిలక్ష్మి,గణేష్ రెడ్డి,మాదాడి రాజేష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు బొజ్జా త్రిమూర్తులు, శ్రీనివాస్, సతీష్,జంగాల కృష్ణ, మహిళా కాంగ్రెస్ కమిటీ సభ్యులు కొలపిన్ని మానస,కొల్లిపాక రమా పంచాయతీ కార్యదర్శి శ్రీకాంత్ పాల్గొన్నారు.

## పెండింగ్ బిల్లులు వెంటనే చెల్లించాలి

**తపస్ జిల్లా ప్రధాన కార్యదర్శి దుగ్యాల శ్రీనివాసరావు**



సామాన్యుని అస్త్రం జులై 28 ధర్మారం

ధర్మారం మండల పరిధిలోని పాఠశాలల్లో సోమవారం రోజున తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం ఆధ్వర్యంలో సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సంఘ జిల్లా ప్రధాన కార్యదర్శి దుగ్యాల శ్రీనివాసరావు మాట్లాడుతూ పెండింగ్ లో ఉన్న ఉపాధ్యాయ ఉద్యోగుల బిల్లులు ప్రభుత్వం వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. ఉద్యోగులు తమ వ్యక్తిగత అవసరాలకోసం ఇబ్బందులు పడుతున్నారని ప్రభుత్వం ఉద్యోగ, ఉపాధ్యాయుల సంక్షేమం కోసం వెంటనే అన్ని రకాల బిల్లులను క్లియర్ చేయాలన్నారు. అలాగే 317 బాధితులకు న్యాయం చేయాలని, %ూ=జ% వెంటనే ప్రకటించాలని, ప్రభుత్వాన్ని కోరారు. సభ్యత్వ నమోదు కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు వనపర్తి అంజయ్య, మండల బాధ్యులు నూతి మల్లయ్య, దశరథ రెడ్డి, రాజేందర్ రెడ్డి, వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు, ప్రధానోపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## బయ్యారం గ్రామంలో మినరల్ వాటర్ ప్లాంట్ ఓపెనింగ్

సిద్దిపేట జిల్లా :- గజ్వేల్ మండలం



బయ్యారం గ్రామంలో శ్రీ రేణుక దేవి మినరల్ వాటర్ ప్లాంట్ ఓపెనింగ్ చెయ్యడం జరిగింది ముఖ్య అతిధులుగా గౌ,శ్రీ,మద్దూరి మల్లరెడ్డి ఆత్మ కమిటీ చైర్మన్ చేతులమీదుగా ఓపెనింగ్ చేయడం జరిగింది ఇట్టి కార్యక్రమం లో అంబేద్కరిస్ట్ చిప్పల యాదగిరి ,నాయకులు సివిల్ కాంట్రాక్టర్ గలేంక నర్సింలు కుమ్మరి లచ్చయ్య. మైస మల్లయ్య. పంగ రాములు చిప్పల మల్లేశం గలెంక కనకయ్య మైస ఎల్లం. పంగ ప్రభాకర్ నాయకులు ...గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

www.asthram.com RNI : TGTEL/25/A1872
సామాన్యుడి అస్త్రం తెలుగు దినపత్రిక

## బిసి కల్చరల్ ఫోరమ్ రాష్ట్ర కమిటీలో జనగామ నుండి నలుగురికి ప్రాతినిధ్యం



జనగామ,జులై 28 సామాన్యుడి అస్త్రం దిన పత్రిక

బిసి కల్చరల్ ఫోరమ్ రాష్ట్ర కమిటీలో జనగామ జిల్లాకు చెందిన నలుగురు కళాకారులకు ప్రాతినిధ్యం లభించింది. సోమవారం హైద్రాబాద్ సోమాజిగూడ ప్రెస్ క్లబ్‌లో జరిగిన బిసి కళాకారుల ఆత్మీయ కలయికలో బిసి సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్ గౌడ్, అనిల్, ఉద్యమ గాయకులు దరువు అంజన్న రాష్ట్రస్థాయి కళాకారుల సమక్షంలో రాష్ట్ర కమిటీ ప్రకటించారు. జనగామ నుండి రాష్ట్రస్థాయిలో కమిటిలో సాంస్కృతిక కార్యదర్శిగా ప్రజా కళాకారులు,జి.వై.గిరి పౌండేషన్ చైర్మన్ జి.కృష్ణ, సలహాదారులుగా ఉస్తాద్ బిస్మిల్లా ఖాన్ జాతీయ అవార్డు గ్రహీత ఒగ్గు రవి,కార్యవర్గ సభ్యులుగా కవి హృదయం సాహిత్య వేదిక వ్యవస్థాపకులు, కవి పెట్లోజు సోమేశ్వరాచారి, అభినందన కల్చరల్ సొసైటీ వ్యవస్థాపకులు, కవి,గాయకులు అయిలా సొమనర్సింహచారికు అవకాశం దక్కింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నలుమూలల నుండి కళాకారులు పాల్గొన్నారు. రాష్ట్ర కమిటీ ఎన్నికైన నలుగురికి పలువురు హర్షం ప్రకటించారు. హర్షం ప్రకటించినవారిలో కవి అభినయ శ్రీనివాస్, మోహన్ బైరాగి, వి.వెంకటాచారి, చంద్రమౌళి, లగిశెట్టి ప్రభాకర్, పొట్టబత్తిని భాస్కర్, డాక్టర్ వేముల సదానందం, చిలుమోజు సాయికిరణ్, తాళ్లపల్లి లక్ష్మణ్ గౌడ్, గడ్డం మనోజ్ కుమార్, రంగరాజు ప్రసాద్ తదితరులు ఉన్నారు.

## బాధిత కుటుంబానికి పరామర్శించడం



సామాన్యుడి అస్త్రం ప్రతినిధి వినయ్ ఇల్లంతకుంట మండలం

హుజురాబాద్ నియోజకవర్గం లోని ఇల్లందకుంట మండలం మల్యాల గ్రామం లో జిల్లా ఓబీసీ మోర్చా కార్యవర్గ సభ్యులు మడ్డి శ్రీనివాస్ నానమ్మ మరణ వార్త విని బీజేపీ జిల్లా అధ్యక్షులు గంగాడి కృష్ణా రెడ్డి పరామర్శించడం జరిగింది ఈ కార్యక్రమం లో ఇల్లందకుంట మండల అధ్యక్షులు బైరెడ్డి రమణారెడ్డి,ఆకుల రాజేందర్, తూర్పాటి రాజు, ఉప్పుల రమేష్, ఆరెల్లి శ్రీనివాస్, గురుకుంట్ల సాంబయ్య,తాళ్ల పాపిరెడ్డి, శీలం సాయి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు

## మా కాలనీ లో కనీసం వీధి దీపాలు ఏర్పాటు చేయండి..

**దొంగల బెడదతో భయందోళనకు గురౌతున్నాం..**

**మున్సిపల్ కమిషనర్ తో సాయిబాబా కాలనీ ఫేజ్ 2 మరియు అరుణోదయ కాలనీ వాసుల వేడుకోలు..**

సామాన్యుడి అస్త్రం - షాద్ నగర్ :




మున్సిపల్ 6 వ వార్డులో గల సాయిబాబా కాలనీ ఫేజ్ 2 మరియు అరుణోదయ కాలనీ కనీస సౌకర్యాలు కల్పించాలని, కనీసం వీధి దీపాలు ఏర్పాటు చేయాలని కాలనీ వాసులు మున్సిపల్ కమిషనర్ కు వినతి పత్రం అందజేశారు.. కాలనీలలో మేమే స్వయంగా కరెంట్ స్తంభాలు ఏర్పాటు చేసుకున్నామని, వాటికి వీధి దీపాలు సరిగ్గా ఏర్పాటు చేయాలని, కాలనీ లలో నిత్యం దొంగ తనాలు జరుగుతున్నాయని, వీధిదీపాలు పెద్దవి ఏర్పాటు చేయాలని కోరారు. అలానే రోడ్లు వర్షాలకు నడలేని దుస్థితి ఉందని, మురుగు నీరు కూడా పోయే పరిస్థితి లేదని, డ్రైనేజ్ లు, రోడ్లు కోడా వేయాలని కోరారు.. ఈ కార్యక్రమంలో కాలనీ వాసులు కటిక శ్రీనివాస్, శ్రీకాంత్, మల్లికార్జున రెడ్డి, పాండు, రాజేష్ తదితరులు పాల్గొన్నారు..

## హుజురాబాద్ డిప్యూటీ డిఎం హెచ్ఓ విధుల నుంచి తొలగించాలని పిర్యాదు

సామాన్యుడి అస్త్రం ప్రతినిధి హుజురాబాద్ నియోజకవర్గం ఇంచార్జ్ :




హుజురాబాద్, జమ్మికుంట లో పుట్టగొడుగుల్లాగా ప్రైవేట్ హాస్పిటల్స్ ఓపెన్ అవుతున్న కనీసము పట్టించుకోకుండా ఒకవైపు ప్రవేట్ హాస్పిటల్స్ పేషెంట్ల దగ్గర నుండి వచ్చిన కాడికి దండుకుంటూ రకరకాల టెస్టులో పేరుతో ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతూ ప్రజల దగ్గర నుంచి అందిన కాడికి దోచుకుంటూ సొమ్ము చేసుకుంటున్న పట్టించుకోని హుజురాబాద్ డిప్యూటీ డి ఎం హెచ్ ఓ చందు నాయక్ .ప్రైవేట్ హాస్పటల్ పై పర్యవేక్షణ చేయకుండా విధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించిన డిప్యూటీ డిఎంహెచ్వో చందు నాయక్ అవినీతి మత్తులో ఉంటూ ప్రభుత్వ హాస్పిటల్స్ పైన బలోపేతం చేయకుండా ప్రైవేట్ హాస్పిటల్స్ కు కొమ్ముకాస్తున్న డిప్యూటీ డిఎంహెచ్వో చందు నాయక్ పైన విచారణ జరిపి శాఖపరమైన చర్యలు తీసుకొని క్రిమినల్ కేసులు నమోదు చేయాలని సంబంధించిన అధికారులను డిమాండ్ చేస్తున్నాం ఈ కార్యక్రమంలో రమేష్, పద్మ శిరీష,ష తదితరులు పాల్గొన్నారు.

# అవస్థలపల్లిగా.. అయ్యవారిపల్లి!





- వాగు పారితే గ్రామానికి అవస్థలే...
- అర్ధంతరంగా నిలిచిన వంతెన పనులు...
- వారం రోజులుగా స్తంభించిన రాకపోకలు...
- పట్టించుకోవాల్సిన అధికారులు పట్టించుకోరు...
- ప్రజాప్రతినిధులు అటు వైపు చూడరు...

సామాన్యుడి అస్త్రం - షాద్ నగర్ :

రంగారెడ్డి జిల్లా ఫరూఖ్ నగర్ మండలంలోని అయ్యవారిపల్లి గ్రామం వర్షాకాలంలో ఎదుర్కొంటున్న కష్టాలు అన్నీ ఇన్నీ కావు. అయ్యవారిపల్లి అవస్థల పల్లిగా మారుతుంది.. ఏటా వర్షాలు మొదలవగానే ఈ గ్రామానికి బయటి ప్రపంచంతో సంబంధాలు తెగిపోతాయి. ప్రస్తుతం వాగు ప్రవహించడంతో గత వారం రోజులుగా అయ్యవారిపల్లికి రాకపోకలు పూర్తిగా నిలిచిపోయాయి. దీనికి తోడు, గత ప్రభుత్వ హయాంలో ప్రారంభించిన వంతెన పనులు నేటికీ అసంపూర్తిగా ఉండటంతో గ్రామ ప్రజల కష్టాలు రెట్టింపు అయ్యాయి.

**వాగు ప్రవాహంతో స్థంభించిన జనజీవనం**

వాగు ప్రవహిస్తుండటంతో గ్రామంలోకి, గ్రామం నుంచి బయటకు వెళ్లే దారులు పూర్తిగా మూసుకుపోయాయి. పిల్లల చదువులు, శుభకార్యాలు, ఇతర పనులన్నీ నిలిచిపోయాయి. అత్యవసర వైద్య సేవలు అందక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. కూలీ పనులకు వెళ్లేవారు, చిన్న వ్యాపారాలు చేసుకునేవారు పనులు లేక ఆర్థికంగా నష్టపోతున్నారు. తాత్కాలికంగా ఉన్న రహదారి కూడా పూర్తిగా కొట్టుకుపోవడంతో, వాగు ఉధృతి తగ్గినప్పటికీ ప్రయాణం అసాధ్యంగా మారింది. అదేవిధంగా ఇదే గ్రామం మీదుగా ఉప్పరిగడ్డ, ఆగిర్యాల తదితర గ్రామాలకు ప్రధాన రహదారి ఇదే కావడంతో నిత్యం వందలాది వాహనాలు ఈ రహదారి గుండానే వెళ్తాయి. ప్రస్తుతం ఈ గ్రామాల ప్రజల సైతం ఇతర మార్గాల్లో వెళ్లాల్సిన పరిస్థితి నెలకొంది.

**అసంపూర్తిగా వంతెన పనులు**

అధికారుల నిర్లక్ష్యంపై గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ప్రతి ఏటా ఇలాంటి పరిస్థితులు ఎదురవుతున్నా, అధికారుల నిర్లక్ష్యంపై గ్రామస్థులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. గత ప్రభుత్వ హయాంలో వాగుపై వంతెన నిర్మాణం చేపట్టినా, పనులు అసంపూర్తిగానే నిలిచిపోయాయి. వంతెన పనులు ఎందుకు ఆగిపోయాయో, వాటిని పూర్తి చేయడానికి ఎందుకు చర్యలు తీసుకోవడం లేదో తమకు అర్థం కావడం లేదని గ్రామస్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కనీసం తాత్కాలికంగానైనా ప్రత్యామ్నాయ రహదారిని ఏర్పాటు చేయడంలోనూ అధికారులు విఫలమయ్యారని వారు మండిపడుతున్నారు.

**తక్షణమే స్పందించాలి.**

అయ్యవారిపల్లి ప్రజలు ప్రస్తుతం అనుభవిస్తున్న కష్టాలపై అధికారులు, ప్రజాప్రతినిధులు తక్షణమే దృష్టి సారించాలని వారు కోరుతున్నారు. వంతెన పనులను వేగవంతం చేసి పూర్తి చేయాలని, ప్రస్తుతానికి తాత్కాలికంగానైనా సురక్షితమైన ప్రత్యామ్నాయ మార్గాన్ని ఏర్పాటు చేయాలని వారు ప్రభుత్వాన్ని వేడుకుంటున్నారు. అయ్యవారిపల్లి గ్రామ ప్రజల దీన పరిస్థితిని ఉన్నతాధికారులు గుర్తించి తక్షణమే చర్యలు తీసుకోవాలని ఆశిద్దాం..

# అభివృద్ధికి ఆమడ దూరంలో ఆదివాసీలు

**సిపిఎం మండల కార్యదర్శి : సత్రపల్లి**

**రేగులగండి గ్రామాన్ని సందర్శించిన సిపిఎం బృందం**

మణుగూరు జూలై 28 సామాన్యుడి అస్త్రం:









మణుగూరు మండల పరిధిలోని రేగులగండి గ్రామ ఆదివాసీలు అభివృద్ధికి ఆమడ దూరంలో నివసిస్తున్నారని,ఆదివాసీల మౌలిక సమస్యలను తక్షణమే పరిష్కరించాలని సిపిఎం మండల కార్యదర్శి సత్రపల్లి సాంబశివరావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం సిపిఎం బృందం రేగులగండి గ్రామాన్ని సందర్శించి స్థానిక సమస్యలను పరిశీలించడం జరిగింది.ఈ సందర్భంగా సత్రపల్లి సాంబశివరావు మాట్లాడుతూ, స్వాతంత్రం సిద్ధించి 75 సంవత్సరాలు పూర్తయినప్పటికీ ఆదివాసీ గ్రామాల సమస్యలు పరిష్కరించడంలో పాలక ప్రభుత్వాలు విఫలం చెందాయని ఆయన అన్నారు.రేగులగండి గ్రామం ఏర్పడి 45 సంవత్సరాలు కావస్తున్న నేటికీ ఆదివాసీల గ్రామాల సమస్యలను పరిష్కరించడంలో పాలక యంత్రాంగం వైఫల్యం చెందారని ఆరోపించారు.కూనవరం గ్రామ పంచాయతీకి కూతవేటు దూరంలో ఉన్న రేగుల గండి గ్రామానికి కనీస రహదారి సౌకర్యం లేక ఆదివాసీలు ఇబ్బందులకు గురవుతున్నారని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. ఆదివాసీలకు అనారోగ్య సమస్యలు వస్తే మంచమే 108 అంబులెన్స్ గా భావించి అక్కడి ఆదివాసీలు కూనవరం వరకు రోగులను మంచంపై మోసుకొచ్చే పరిస్థితి దాపురించిందని ఆందోళన వ్యక్తం చేశారు. గ్రామంలో అంతర్గత రహదారులు లేక అనేక ఇబ్బందులకు గురవుతున్నారని ఆయన అన్నారు.గతంలో ఐటిడిఏ ద్వారా సోలార్ ఏర్పాటు చేశారని సోలార్ కూడా మూడు సంవత్సరాల నుండి మరమ్మత్తులకు గురికావడంతో ఆదివాసీలు అంధకారంతో కున్నారిల్లుతున్నారని,రాత్రి సమయంలో పిల్లాపాపలతో భయాందోళనకు గురవుతున్నారని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు.గ్రామంలో ఉన్న ప్రాథమిక పాఠశాల భవనం చుట్టూ ప్రహరీ గోడ లేకపోవడంతో ఇటీవల కురుస్తున్నటువంటి వర్షాలకు పాఠశాల చుట్టూ మడుగులుగా ఏర్పడి నీరు నిలవడంతో అందులో దోమలు వృద్ధిచెంది పాఠశాలలో చదువుకుంటున్నటువంటి విద్యార్థిని విద్యార్థులకు అట్టి దోమలు కుట్టడంతో విష జ్వరాల బారిన పడుతున్నారని ఆయన అన్నారు.అదే పాఠశాలలో చదువుకుంటున్న బాలుడు విష జ్వరంతో మృతి చెందినటువంటి సంఘటన కూడా ఉందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.పై సమస్యలను తక్షణమే పరిష్కరించాలని సిపిఎం పార్టీగా డిమాండ్ చేశారు.పరిష్కరించని ఎడల సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ప్రత్యక్ష ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు నైనారపు నాగేశ్వరరావు,గుండి భీమయ్య,కారం భీమయ్య, గంగరాజు,దేవయ్య,రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# రూ.25లక్షల వ్యయంతో విద్యుత్ సంబంధించిన మరమ్మతులు

**నిధులు మంజూరు చేయించిన ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ కి ప్రత్యేక ధన్యవాదాలు..**

సామాన్యుడి అస్త్రం - షాద్ నగర్:




కేశంపేట గ్రామంలో గత 50 సంవత్సరాల క్రితం వేసిన విద్యుత్ లైన్లతో తరచూ అంతరాయం ఏర్పడుతోందని కేశంపేట మాజీ సర్పంచ్ శ్రీధర్ రెడ్డి గ్రామస్తులతో కలిసి ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ దృష్టికి తీసుకెళ్లడంతో, వారు వెంటనే స్పందించి గ్రామంలో శిథిలావస్థకు చేరిన విద్యుత్ స్తంభాలను తొలగించి, నూతన స్తంభాలను ఏర్పాటు చేయడంతో పాటు పాడుబడిన విద్యుత్ వైర్లను మార్చేందుకు, అదేవిధంగా గ్రామం విస్తరించడంతో అక్కడి వరకు విద్యుత్ లైన్లు ఏర్పాటు చేసేందుకు అవసరమైన నిధులను మంజూరు చేయించారు. ఎన్నో ఏళ్ల సమస్యను తీర్చినందుకు గ్రామస్తులు ఎమ్మెల్యే శంకర్ కి కృతజ్ఞతలు తెలియజేస్తున్నారు.ఈ కార్యక్రమంలో కేశంపేట మాజీ జెడ్పిటిసి శ్రీమతి తాండ్ర విశాల శ్రవణ్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల పార్టీ అధ్యక్షులు గూడ వీరేశం, కేశంపేట్ మాజీ సర్పంచ్ శ్రీధర్ రెడ్డి, స్థానిక ఎమ్మార్వో, కాంగ్రెస్ పార్టీ నాయకులు, గ్రామ ప్రజలు, విద్యుత్ శాఖ అధికారులు, తదితరులు పాల్గొన్నారు..

www.asthram.com RNI : TGTEL/25/A1872
సామాన్యుడి అస్త్రం
తెలుగు దినపత్రిక

# ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి ఓ వీధి రౌడీ!

- శిశుపాలుడి తప్పుల్లా కౌశిక్ రెడ్డి తప్పులు 100 పూర్తి
- మూడు నెలల్లో చూసుకో నీ సంగతి ఏం జరుగుతుందో..?
- నిచమైన భాష, ఇంత దిగజారుడుతనం అవసరమా..?
- అధికార తాపత్రయం కోసం రాజకీయాలను భ్రష్టు పట్టించారు
- కుక్కలకు ఉన్న విశ్వాసం మీకు లేకుండా పోయింది
- నీలా దిగజారి విమర్శించాలంటే ఎంతకైనా తెగిస్తాం..
- "షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్" అల్టిమేటం



**సామాన్యుడి అస్త్రం - షాద్ నగర్**

బిఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి ఓ వీధి రౌడీల ప్రవర్తిస్తున్నాడు.. పార్టీ మెప్పుకోసం నీచమైన భాషను వాడుతూ పూర్తిగా దిగజారిపోయాడు.. నీవు మాట్లాడినట్టుగా నీ కన్నా ఎక్కువగా మా కార్యకర్తలు మాట్లాడగలరు.. కానీ మాకు సంస్కారం అడ్డు వస్తుంది.. శిశుపాలుడి తప్పుల్లా నీ తప్పులు కూడా 100 పూర్తయ్యాయి.. మూడు నెలలు ఆగు నీ సంగతి ఏంటో చూస్తాం..! అంటూ రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ ఎమ్మెల్యే, రాష్ట్ర ప్రభుత్వరంగ సంస్థల చైర్మన్ వీర్లపల్లి శంకర్ బిఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డికి అల్టిమేటం జారీ చేశారు. సోమవారం షాద్ నగర్ ప్రభుత్వ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ మాట్లాడుతూ.. ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి తీరుపై ధ్వజమెత్తారు. తెలంగాణలో రాజకీయ విలువలను పూర్తిగా దిగజార్చుతూ దురహంకారాన్ని ప్రదర్శిస్తూ సీఎం రేవంత్ రెడ్డి పై దుష్ప్రచారం చేస్తున్న పాడి కౌశిక్ రెడ్డి తన తీరు మార్చుకోకపోతే తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని హెచ్చరించారు. లేనిది ఉన్నట్టుగా దుష్ప్రచారానికి పాల్పడుతూ వికృత చేష్టలు చేస్తున్న పాడి కౌశిక్ రెడ్డి రాజకీయ విధానాలు రాజ్యాంగానికే విరుద్ధంగా ఉన్నాయని మండిపడ్డారు. రోజురోజుకు బిఆర్ఎస్ నాయకులు విలువలు దిగజార్చుతున్నారని బజారులో కుక్కల కన్నా హీనంగా ప్రవర్తిస్తున్నారని వాటికైనా కనీసం విశ్వాసం ఉంటుందని ఎమ్మెల్యే విమర్శించారు. బిఆర్ఎస్ పార్టీ మెప్పు కోసం దిగజారుడుతనాన్ని ప్రదర్శిస్తున్న పాడి కౌశిక్ రెడ్డి తన రాజకీయ వైఖరి మార్చుకోకపోతే గుణపాఠం చెబుతామని అన్నారు. రాజకీయాల్లో భార్యా పిల్లలను అడ్డంగా పెట్టుకుని ఎమ్మెల్యేగా గెలిచిన పాడి కౌశిక్ రెడ్డి మళ్ళీ అదే ప్రయత్నం చేస్తున్నాడని ఎద్దేవా చేశారు. సీఎం రేవంత్ రెడ్డిని వ్యక్తిగతంగా విమర్శిస్తున్న పాడి కౌశిక్ రెడ్డి పై చట్ట ప్రకారమే చర్యలకు ఉపక్రమిస్తామని తమ కాంగ్రెస్ కార్యకర్తలు తలుచుకుంటే ఏమవుతుందో ప్రజలకు తెలుసని కానీ తాము సమయమనం పాటిస్తున్నామని అన్నారు. తెలంగాణ త్యాగాల గడ్డ అని ఇక్కడ పోరాటాలు పౌరుషాలు కొత్తేం కాదని తాము పౌరుషం చూపిస్తే ఏం జరుగుతుందో పాడి కౌశిక్ రెడ్డి గ్రహించాలన్నారు. ఓ వీధి రౌడీలా కౌశిక్ రెడ్డి ప్రవర్తిస్తున్నాడని శాసనసభ ద్వారా శాసన చట్టాల ద్వారా రాజ్యాంగంపై ప్రమాణం చేసి నేడు ఒక ఎమ్మెల్యే మాట్లాడని మాటలను మాట్లాడుతున్నాడని దీనిని ప్రజలు గమనించాలని సూచించారు. ఒక ఎమ్మెల్యేగా కాకుండా వీధి రౌడీలా ప్రవర్తిస్తున్న కౌశిక్ రెడ్డి విజ్ఞతకే కాంగ్రెస్ పార్టీ వదిలిపెడుతుందని పేర్కొన్నారు.

**అధికారం చేజారిందని కడుపుమంట..**

కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి 15 నెలలు దాటిందని ఈ మాత్రానికే బిఆర్ఎస్ పార్టీకి కడుపు మండుతుందని ఓర్చుకోలేకపోతున్నారని ఎమ్మెల్యే శంకర్ అన్నారు. సమాజంలో రాచరిక పాలన కనుమరుగైందని దొరల పాలనను ప్రజలు అంతమొందించారని ఆ తర్వాత కెసిఆర్ కుటుంబ పాలనకు చమర గీతం పాడారని ప్రజాస్వామ్య ప్రభుత్వాలు రాజ్యం ఏలుతున్నాయని దీనిని కేసీఆర్ గుర్తుంచుకోవాలని హెచ్చరించారు. అధికారంలో వచ్చేందుకు తాపత్రయ పడుతున్న టిఆర్ఎస్ పార్టీ గడిచిన 15 నెలల్లో అస్తమానం ప్రభుత్వం పై విమర్శలు చేస్తూనే వస్తుందని దీనిని ప్రజలు గమనిస్తున్నారని అన్నారు. తెలంగాణ సెంటిమెంటును ఉద్యమాన్ని వాడుకొని కుటుంబ పాలనతో రాష్ట్రాన్ని సర్వనాశనం చేసిన కెసిఆర్ మళ్లీ అధికారంలోకి రావడం కల అని అన్నారు. మరో జన్మ ఎత్తిన కేసీఆర్ మూడోసారి ముఖ్యమంత్రి కాలేడని స్పష్టం చేశారు. తమ కుటుంబం ముందు సత్యహరిచంద్ర కుటుంబం కూడా దిగదుడుపే అన్న ధోరణితో కేసీఆర్ కుటుంబ సభ్యులు వ్యవహరిస్తున్నారని వారి ప్రవర్తన తీరును ప్రజలు గమనిస్తున్నారని అన్నారు. తెలంగాణ రాష్ట్రాన్ని భ్రష్టు పట్టించిన వారు ఎవరు ప్రజలకు మొత్తం తెలుసు అన్నారు.

**మీడియా గ్రహించాలి..**

రాష్ట్రంలో ప్రస్తుతం బిఆర్ఎస్ నాయకులు ప్రవర్తిస్తున్న తీరు మీడియా గమనించాలని వాస్తవాలను ప్రజలకు చేరవేయాలని ఎమ్మెల్యే శంకర్ కోరారు. ప్రజాస్వామ్యంలో వాస్తవాలను ప్రతిబింబించే బాధ్యత మీడియా పైనే ఉందని మీడియా తలుచుకుంటే ఎవరు తప్పు చేసినా చీల్చి చెండాడుతుందని తనకు ఆ నమ్మకం ఉందని ఎవరు తప్పు చేసినా వదలకూడదని ప్రస్తుతం రాష్ట్రంలో రాజా రాజకీయ పరిణామాల నేపథ్యంలో ప్రతిపక్ష నాయకులు మాట్లాడుతున్న భాష వ్యవహరిస్తున్న తీరు తప్పుడు పద్ధతులను ఎండగట్టాలని మీడియాకు విజ్ఞప్తి చేశారు. ఇప్పటివరకు ఎంతో ఓపిక పట్టణం ఇకపై ఓపిక పట్టే ప్రసక్తే లేదు.. ప్రజాస్వామ్యాన్ని గౌరవించి ముందుకు సాగుతున్నాం కౌశిక్ రెడ్డి లాంటి వీధి రౌడీలను ఎదుర్కోవడం తమకు కాంగ్రెస్ పార్టీకి పెద్ద సమస్య కాదని కాకపోతే ఆలోచిస్తున్నామని మూడు నెలల్లో తప్పకుండా ఫలితం చూపిస్తామని హెచ్చరించారు.

**మీరు సత్యహరిశ్చంద్రులా..?**

సిగ్గుండాలి ఎదుటి వ్యక్తులను మాట్లాడేటప్పుడు వాస్తవాలు ఏమిటో తెలుసుకొని మాట్లాడాలని ఎమ్మెల్యే శంకర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. సత్య హరిశ్చంద్రుడిలా మాట్లాడుతున్న కొందరు ప్రతిపక్ష నాయకులు వాస్తవాలు ఏమిటో తెలుసుకోవాలని హితవు పలికారు. రాష్ట్రంలో డ్రగ్స్ మూలాలకు ఆధ్యుడు ఎవరో తమకు తెల్వదా అని ప్రశ్నించారు. రాష్ట్రాన్ని డ్రగ్స్ మయంగా మార్చిన నాయకుడు గల్లి గల్లి కి బెల్ట్ షాపులు ఏర్పాటు చేసి మద్యం ఎరులై పారేలా చేసింది ఎవరని ప్రశ్నించారు. డ్రగ్స్ కు బానిసై పట్టుబడి పరీక్షలు చేయొద్దని కోర్టు ద్వారా ఆర్డర్ పొందింది ఎవరని ప్రశ్నించారు. కళాశాలలో గంజాయి చాక్లెట్లు విచ్చలవిడిగా లభిస్తున్నాయని డ్రగ్స్ దొరుకుతుందని దీనిని విస్తృతం చేసిన పాపం ఎవరిదో ప్రజలకు తెలుసని దెప్పి పొడిచారు. ఒరిస్సా పశ్చిమబెంగాల్ ను మించి ఇక్కడ మత్తు వ్యాపారాన్ని నడిపించిన ఘనత అందరికీ ఎరుకే అన్నారు. సీఎం రేవంత్ రెడ్డిని కాంగ్రెస్ ప్రభుత్వం విమర్శిస్తున్న వారికి రాబోయే భవిష్యత్తులో పుట్టగతులు ఉండవని హెచ్చరించారు. ప్రజాస్వామ్యం ఎవరి సొత్తు కాదని రాష్ట్రంలో అన్ని వర్గాలకు సమన్యాయం చేస్తూ నేడు 42 శాతం బి సి రిజర్వేషన్ తీసుకురావడం ప్రతిపక్షానికి గిట్టడం లేదని అందుకే కాంగ్రెస్ పార్టీకి ఎక్కడ పేరు వస్తుందోనని భావించి తప్పుడు ప్రచారాలు తప్పు రాజకీయాలు రాష్ట్రంలో ప్రచారం చేస్తున్నారని అన్నారు. ఒకరు డ్రగ్స్ కు బానిసయితే మరొకరు మద్యం జాతిపితా అని ఎన్ని తలకింద తపస్సులు చేసిన ప్రతిపక్షం అనుకున్నది నెరవేరదని ఎమ్మెల్యే కరాకండిగా చెప్పారు. ఎగిరెగిరి మిడిసిపడుతున్న నాయకుల సంగతి త్వరలోనే తేలుస్తామని ఎమ్మెల్యే శంకర్ నర్మగర్భంగా చెప్పారు. ఈ విలేకరుల సమావేశంలో కాంగ్రెస్ నాయకులు కృష్ణారెడ్డి, జంగా నరసింహా యాదవ్, రాజు, శ్రీకాంత్ రెడ్డి, హరేందర్ రెడ్డి, సుదర్శన్ గౌడ్, చెంది తిరుపతిరెడ్డి పురుషోత్తం రెడ్డి బాలరాజ్ గౌడ్, అగ్గనూర్ బస్వం, శ్రీను నాయక్ నెహ్రూ నాయక్ వీర్లపల్లి అన్వర్ దర్శన్ గౌడ్ లింగారెడ్డి గూడ అశోక్ గంగమోని సత్తయ్య తదితరులు పాల్గొన్నారు..

## ఇందిరమ్మ ఇండ్లకు భూమి పూజ




**జనగామ,జులై 28 సామాన్యుడి అస్త్రం దిన పత్రిక**

డాక్టర్ పల్లా రాజేశ్వర్ రెడ్డి సహకారంతో మంజూరైనటువంటి ఇందిరమ్మ ఇండ్లకు 12వ వార్డు వివర్స్ కాలనీ లో భూమి పూజ కార్యక్రమం చేయడం జరిగింది డాక్టర్ పల్లా రాజేశ్వర్ రెడ్డి సహకారంతో మంజూరైనటువంటి ఇందిరమ్మ ఇండ్లకు 12వ వార్డు వివర్స్ కాలనీ లో భూమి పూజ కార్యక్రమం చేయడం జరిగింది 1,కాముని ఉమా2, రచ్చ వరలక్ష్మి 3,కర్రె ఉమా4, శ్రీరామ్ ధనలక్ష్మి మరియు 5,బిర్రు భవాని ఇండ్లకు భూమి పూజ చేయడం జరిగింది లబ్ధిదారులందరూ మా ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి త్వరగా కోలుకొని ప్రజల మధ్యలో ఉండాలని మాట్లాడుతూ కార్యక్రమానికి వార్డ్ మాజీ రాజా కౌన్సిలర్ గుర్రం భూలక్ష్మి నాగరాజు వార్డ్ అధ్యక్షులు చిదురాల గణేష్ ,గుర్రం ఉపేందర్ సీనియర్ నాయకులు బిట్ల శంకర్, బేతి వెంకటేశ్వర్లు, రచ్చ శివ కాముని వేణు, ఎనగందుల యాదగిరి, కాముని నరసింహులు ,వైట్ల శివ, బేతి సాకేత్ బొడ్డు నరసింహులు చింతకింది రాము రాకేష్ శ్రీనివాస్ మరియు ముఖ్య కార్యకర్తలు పాల్గొన్నారు

## రాష్ట్ర ఎస్టీ సంక్షేమ కమిటిలో ఆదివాసీయేతరులను తొలగించాలి

**దేవీ పట్నం జులై 28.**



రాష్ట్ర ఎస్టీ సంక్షేమ కమిటీ లో నియమించిన ఆదివాసీయేతరులను తొలగించాలని ఏపీ ఆదివాసీ జేఏసీ రాష్ట్ర వైస్ చైర్మన్ తెల్లం శేఖర్ ఓ ప్రకటనలో డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా తెల్లం శేఖర్ మాట్లాడుతూ...ఇటీవల ఏపీ రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన రాష్ట్ర ఎస్టీ సంక్షేమ కమిటీ లో ఆదివాసీయేతరులను నియమించడం రాజ్యాంగ విరుద్ధం అన్నారు.రాష్ట్ర ఎస్టీ సంక్షేమ కమిటీ లో ఆదివాసీయేతరులను నియమించటం వలన 5 వ షెడ్యూల్డ్ భూ భాగంలో ఉన్న ఆదివాసీల అభివృద్ధి సంక్షేమం రక్షణ మరియు హక్కులు,చట్టాల పరిరక్షణ కోసం ఎటువంటి కృషి చేయచేయటం లేదన్నారు.రాష్ట్ర ప్రభుత్వానికి ఆదివాసులు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలు విద్యా,వైద్యం,ఉద్యోగ,ఉపాధి,హక్కులు,చట్టాలు మరియు మౌలిక వసతులు కల్పించడంలో మరియు పరిష్కారం కోసం ఎటువంటి నివేదికలు రాష్ట్ర ప్రభుత్వానికి పంపించటం లేదన్నారు.కావున ఏపీ రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన రాష్ట్ర ఎస్టీ సంక్షేమ కమిటీ లో నియమించిన ఆదివాసీయేతరులను తొలగించి ఆదివాసీ ప్రజా ప్రతినిధులను నియమించాలి.లేదా ఆదివాసీ ఉద్యోగ సంఘాలతో ఉన్న ఆదివాసీ మేధావులను మరియు ఆదివాసీ ప్రజా సంఘాలతో పనిచేస్తున్న నాయకులను నియమించాలని ఏపీ ఆదివాసీ జేఏసీ రాష్ట్ర వైస్ చైర్మన్ తెల్లం శేఖర్ ఓ ప్రకటనలో డిమాండ్ చేశారు.

## నరేంద్ర మోడీ పాలనలో పెరిగిన పేదరికం ఆర్థిక అసమానతలు

**సోషలిజమే దేశానికి ప్రత్యామ్నాయం సిపిఎం రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ**

**జనగామ,జులై 28 సామాన్యుడి అస్త్రం దిన పత్రిక**



జనగామ . కేంద్ర నరేంద్ర మోడీ బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాల వలన ఈ 11 సంవత్సరాల కాలంలో దేశంలో ప్రజల మధ్యన ఆర్థిక అసమానతలు పెరగడంతో పాటు పేదరికం నిరుద్యోగం పెరిగి దేశ ప్రజలకు శాపంగా మారిందని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ అన్నారు

సోమవారం రోజున స్వతంత్ర సమరయోధుడు జనగామ మాజీ శాసనసభ్యులు కామ్రేడ్ అమరజీవి ఏసి రెడ్డి నరసింహారెడ్డి 34వ వర్ధంతి సభ జిల్లా కార్యదర్శి మోకు కనకా రెడ్డి అధ్యక్షతన జనగామ లోని సాయిరాం కన్వెన్షన్ హాల్లో జరిగింది. ఈ సందర్భంగా ముఖ్యఅతిథిగా పాల్గొని జాన్ వెస్లీ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న నూతన ఆర్థిక కార్పొరేట్ విధానాల వలన దేశంలో 140 కోట్ల మంది ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారని అన్నారు దేశంలో రెండు శాతం కూడా లేని కార్పొరేట్ శక్తులు పెట్టుబడుదారులు ధనిక వర్గాలు చేతిలో దేశ సంపదంత పోగవటం వలన ప్రజలలో ఆర్థిక అసమానతలు పేదరికం దారిద్రం నిరుద్యోగం పెరిగి ప్రజలు తీవ్రమైన ఇబ్బందులు పడుతున్నారు. దేశాన్ని దోచుకుంటున్న కార్పోరేట్ శక్తులకు లక్షల కోట్లు రాయితీలుఇస్తూ ఓట్లు వేసి గెలిపించి గద్దె మీద కూర్చుండపెట్టిన ప్రజలపై జిఎస్టి పేరుతో పనుల భారాలను వేస్తూ ధరలు పెంచి ప్రజల జీవన విధానం పై తీవ్రమైన భారం వేస్తున్నారు. దీని ఫలితంగా సుమారు దేశంలో 80 కోట్ల మంది ప్రజలు ఆహార ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు దీనితోపాటు రైతులకు గిట్టుబాటు ధర కల్పించడం లేదు వ్యవసాయ రంగాన్ని చాప కింద నీరు లాగా కార్పోరేట్ శక్తులకు అప్పజెప్తున్నారు కార్మిక హక్కులను కాలరాస్తూ లేబర్ కోడ్లు తీసుకువచ్చి ఎనిమిది గంటల పని దినం నుండి 12 గంటల పని విధానాన్ని తీసుకువచ్చి కార్మికులకు నష్టం చేస్తున్నారు ప్రజా సమస్యలు పరిష్కరించకుండా విద్వేషాలు రెచ్చగొడుతూ పాలన చేస్తున్నారు దళితులు గిరిజనులు ఆదివాసులు సమస్యలు పరిష్కరించడం లేదు మహిళలకు రక్షణ లేకుండా పోయిందన్నారు ప్రతిపక్ష పాలిత రాష్ట్రాలకునిధులు ఇవ్వకుండా ఇబ్బందులకు గురి చేస్తున్నారు ఇది ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధం తెలుగు రాష్ట్రాల్లో నది జలాల సమస్యను పరిష్కరించకుండా కాలయాపన చేస్తుంది ఎన్నికల కమిషన్ను స్వతంత్రంగా పనిచేయకుండా బిజెపి సంస్థగా మార్చే కుట్ర చేస్తుందన్నారు బిజెపి ప్రజా వ్యతిరేక విధానాలపై పెద్ద ఎత్తున పోరాటాలు చేయాలన్నారు.

రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను అమలు చేయకుండా రాష్ట్ర ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తుందన్నారు ఈ ప్రజా వ్యతిరేక విధానాలపై రాష్ట్రవ్యాప్తంగా స్థానిక సమస్యలపై ఆగస్టు సెప్టెంబర్ నెలలో గ్రామాలు పట్టణాల్లో పార్టీ కార్యకర్తలు పర్యటించి సమస్యల పరిష్కారం కోసం పోరాటాలు చేయాలన్నారు ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన అన్ని వాగ్దానాలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. సభకు ముందు నెహ్రూ పార్క్ నుండి సాయిరాం కన్వెన్షన్ హాల్ వరకు భారీ ర్యాలీ నిర్వహించడం జరిగింది సందర్భంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి రాష్ట్ర కార్యదర్శి పూలమాల వేసి నివాళు లర్పించారు నోట్. సభ ప్రారంభానికి ముందు ఎ.సి రెడ్డి కి ముదిగొండలో అమరులైన వీరులకు నివాళు లర్పించారు. ఈ సభలో ప్రజానాట్యమండలి కళాకారులు కళారూపాలు ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు రాపర్తి రాజు అహల్య సాంబరాజు యాదగిరి సింగారపురమేష్ బొట్ల శేఖర్ రాపర్తి సోమయ్య జిల్లా కమిటీ సభ్యులు బూడిద గోపి జోగు ప్రకాష్ బెల్లంకొండ వెంకటేష్, బోడ నరేందర్ పుత్కనూరు ఉపేందర్ భూక్య చందు నాయక్ ఎండి షబానా ఎండి అజారుద్దీన్ బిట్ల గణేష్ చిట్యాల సోమన్న మునిగిల రమేష్ కొడపాక యాకయ్య బొడ్డు కర్ణాకర్ గంగాపురం మహేందర్ సారయ్య బాల్య వెంకట మల్లయ్య కళ్యాణం లింగం పల్లెల లలిత పందిల కళ్యాణి బూడిది ప్రశాంత్ పాముకుంట్ల చందు మబ్బు ఉప్పలయ్య ధరావత్ మహేందర్ సూరి మల్లేష్ అంజయ్య శంకర్ శివ కచ్చ గల వెంకటేష్ ఉపేందర్ రాజు అంజమ్మ జయ గౌసియా రజిత తదితరులు పాల్గొన్నారు